

కరుణించమ్మా.. కాత్యాయనీ

జిల్లావ్యాప్తంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తులు పూజలు చేస్తున్నారు. త్రిపురాంతకం బాలాత్రిపురసుందరీదేవి ఆలయంలో బాలాత్రిపురసుందరీదేవి అమ్మవారు మంగళవారం సింహ వాహనంపై కాత్యాయనీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఉభయదాతలు, భక్తులు ఉత్సవమూర్తికి తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో ఊరేగింపు నిర్వహించారు.

– న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

వచ్చే వారంలో పల్లె పండగ చేద్దాం



ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామసభల్లో గుర్తించిన పనులన్నింటినీ వచ్చే వారం నిర్వహించే 'పల్లె పండగ' కార్యక్రమంలో ప్రారంభించేలా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో అమరావతిలోని సచివాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో చేపట్టనున్న పనులను కలెక్టర్ ఆయనకు వివరించారు. 972 పనులకు పరిపాలన అనుమతులిచ్చామని, మరో 928 పనులకు సాంకేతిక అనుమతులు లభించినట్లు తెలిపారు. సిమెంట్ సరఫరా సకాలంలో అందించేలా చేస్తే జనవరి నాటికి పనులన్నీ పూర్తిచేస్తామని చెప్పారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఇప్పటికే ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. సమావేశంలో డ్వామా పీడీ జోసఫ్ కుమార్, జడ్పీ సీఈవో చిరంజీవి, డీఎల్‌డీవో ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.


రాజకీయ రచ్చ... పిల్లలకా శిక్షా!



- మధ్యలోనే బడి మానేస్తున్న విద్యార్థులు
- బాధ్యతల పర్యవేక్షణకు కానరాని అధికారులు
- సిఫార్సులు.. ఒత్తిళ్లతో భర్తీకి నోచని పోస్టులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే:

విద్యాశాఖకు అనుబంధ సంస్థ సమగ్రశిక్షా విభాగం. ఇందులోని సెక్టోరల్ అధికారుల పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌లతో భర్తీ చేస్తుంటారు. అధికారి హోదా కలిగిన వీటికి డిమాండ్ ఎక్కువ. రాజకీయ పలుకుబడి కలిగిన ఉపాధ్యాయులు.. ప్రజాప్రతినిధులతో సిఫార్సులు చేయించుకుని చేరడం పరిపాటి. అయిదేళ్ల పాటు జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో పనిచేసే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత వారిని సమీపంలో ఖాళీగా ఉన్న పాఠశాలలకు తిరిగి ఉపాధ్యాయులుగా బదిలీ చేస్తారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు తమ అనుకూలుర కోసం పోటీ పడ్డారు. తమవారి కంటే తమవారికంటూ పోటీ పడ్డారు. చివరికి సమన్వయం లేక కీలకమైన పోస్టులన్నీ రెండేళ్లుగా భర్తీకి నోచుకోకుండా చేశారు.



దీర్ఘకాలంగా పాఠశాలలకు గైర్హాజరవుతున్న విద్యార్థుల పేర్లను హెచ్‌ఎంలు డ్రాప్‌బాక్స్‌లో ఉంచుతారు. తాజా సర్వే ప్రకారం జిల్లావ్యాప్తంగా ఇటువంటి పిల్లలు 15,200 మంది ఉన్నట్లు సమాచారం. వీరంతా ఎక్కడున్నారనేది తెలుసుకోవాల్సిన బాధ్యత సమగ్రశిక్షా విభాగంపై ఉంటుంది. అటువంటి వారిని తిరిగి బడిలో చేర్పించే ప్రక్రియను సెక్టోరల్ అధికారి పర్యవేక్షిస్తారు. సీజనల్ వసతి గృహాల్లో చేర్చడానికి అర్హులైన పిల్లల గుర్తింపు, దివ్యాంగ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి చదువు చెప్పడం, కేజీబీవీల్లో బోధన, భోజనం సక్రమంగా అందుతున్నదీ లేనిదీ కూడా సెక్టోరల్ అధికారులు చూస్తుంటారు. ప్రస్తుతం ఆ పోస్టులు ఖాళీగా ఉండటంతో ఈ ప్రక్రియ అంతా పడకేసింది.

ప్రక్రియను అడ్డుకున్న నాటి వైకాపా ఎమ్మెల్యేలు...

సమగ్రశిక్షాలో ప్రస్తుతం ఏపీవో, ఏఎంవో పోస్టుల్లో మాత్రమే ఉపాధ్యాయులున్నారు. గత ప్రభుత్వ హయాంలో భర్తీకి ప్రకటన జారీ చేశారు. అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ప్రతిభావంతుల జాబితా తయారు చేసి ముఖాముఖిలకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో తాము సిఫార్సు చేసిన వారికే పోస్టులివ్వాలని అప్పటి వైకాపా ఎమ్మెల్యేలు పట్టుబట్టారు. దీంతో నియామకాల ప్రక్రియను నిలిపివేశారు. నాటి నుంచి విధుల్లో కొనసాగుతున్న ఇద్దరు అధికారులకే మిగిలిన పోస్టుల బాధ్యతలు అప్పగించారు. పర్యవేక్షణ భారంగా మారవడంతో వారు అడపాదడపా మాత్రమే పనులు చేయిస్తున్నారు.



ప్రభుత్వం మారినా అవే పరిస్థితులు..!

కూటమి ప్రభుత్వం కొలువుదీరాక ప్రస్తుత ఎమ్మెల్యేల ద్వారా కొందరు ఉపాధ్యాయులు ఆయా పోస్టులకు సిఫార్సు లేఖలు సమర్పించారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు నెలల క్రితం పాత ప్రకటన రద్దు చేసి కొత్తది జారీ చేసి అర్హుల నుంచి దరఖాస్తులు కోరారు. మొత్తం ఆరు పోస్టులకు 52 మంది దరఖాస్తు చేయగా.. వారిలో నుంచి ప్రతిభావంతుల జాబితా తయారు చేశారు. ఈ నేపథ్యంలో తాము సూచించిన వారికే పోస్టులు ఇవ్వాలంటూ ప్రజాప్రతినిధుల నుంచి మళ్లీ ఒత్తిడి పెరగడంతో విషయాన్ని ఎస్పీడీ దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ నుంచి ఆమోదం లభించలేదు. సిఫార్సుల సమస్య లేకుండా చూసేందుకు ఉపాధ్యాయుల స్థానంలో ఇతరులను కాంట్రాక్టు పద్ధతిలో నియమించడం మేలనే అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం.



మాట్లాడుతున్న మంత్రి బాలవీరాంజనేయస్వామి.. చిత్రంలో ఎంపీ మాగుంట, కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ గోపాలకృష్ణ

అందరి సహకారంతో స్వర్ణ ప్రకాశం

- కార్యశాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: 2047 నాటికి జిల్లాను స్వర్ణ ప్రకాశంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుదామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ రూపకల్పనలో భాగంగా ఒంగోలు ప్రకాశం భవన్‌లో మంగళవారం కార్యశాల నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడం, నిరుద్యోగ సమస్య రూపుమాపడం, ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెంచే లక్ష్యంతో ముందుకు పోతున్నట్లు వివరించారు. జిల్లాలో ఫార్మా, గ్రానైట్ రంగానికి మరింత ప్రోత్సాహం అందించనున్నట్లు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైద్య, విద్య, వ్యవసాయ, పారిశ్రామిక, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ.. 15 శాతం వృద్ధి రేటుతో జిల్లా, మండల స్థాయిలో రానున్న అయిదు సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జేసీ రోణంకి గోపాలకృష్ణ, డీఆర్వో శ్రీలత, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, సీపీవో వెంకటేశ్వర్లుతో పాటు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇదీ నేతల విజన్...: కార్యశాలలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర గృహ నిర్మాణ, అర్బన్ డెవలప్‌మెంట్ పార్లమెంట్ కమిటీ ఛైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ.. కొత్తపట్నంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి స్థలం ఎంపిక చేశామని, జిల్లాలో రొయ్యల సాగు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో శీతల గిడ్డంగులు నిర్మించాలని సూచించారు. తాగునీటి ఎద్దడి దృష్ట్యా శాశ్వత పరిష్కారానికి అధికారులు దృష్టి సారించాలని, ట్రిపుల్ ఐటీని స్థానికంగా ఏర్పాటు చేయాలని కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. రైతులు వ్యవసాయ బోర్ల కింద ఉద్యాన పంటలు సాగు చేసుకునేలా ప్రోత్సహించి ఆదాయం పొందేలా చూడాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. గిద్దలూరు ప్రాంతంలో సైనికులు ఎక్కువగా ఉన్నందున ప్రైవేట్‌గానైనా సైనిక పాఠశాల ఏర్పాటు చేయాలని, పశ్చిమ ప్రకాశంలో పరిశ్రమలను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు.



హాజరైన ఒంగోలు, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు జనార్దన్, ఉగ్రనరసింహారెడ్డి, నారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి



నడిరోడ్డుపై రౌడీషీటర్ రభస



- పాత మార్కెట్‌లో పుట్టినరోజు వేడుకలు
- అర్ధరాత్రి ఆటోడ్రైవర్‌పై దాడి.. గాయాలు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: అది ఒంగోలు నగరం నడిబొడ్డున ఉన్న పాత మార్కెట్ ప్రాంతం. సోమవారం అర్ధరాత్రి తన అనుచరులతో ఓ రౌడీషీటర్ అక్కడికి వచ్చాడు. జన్మదిన వేడుకలంటూ కేక్ కోశాడు.. అరుపులు కేకలతో పరిసరాలను హోరెత్తించాడు. తన వెంట ఉన్న వారికి అక్కడే మందు కూడా తాగించాడు. అనంతరం అందరూ కలిసి మద్యం మత్తులో కొద్దిసేపు వీరంగం సృష్టించారు. నానా రభస చేశారు. రాత్రి సుమారు 2.30 గంటల వరకు ఈ తతంగం సాగింది. ఆ సమయంలో ఆటోతో ఆటుగా వెళ్లిన అన్నవరప్పాడుకు చెందిన ఉంగరాల సాయికృష్ణ అనే డ్రైవర్‌తో అకారణంగా గొడవ పెట్టుకున్నారు. ఆపై పిడిగుద్దులతో విరుచుకుపడి అతన్ని విచక్షణారహితంగా కొట్టారు. చికిత్స నిమిత్తం వైద్యశాలలో చేరిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గతంలోనూ ఇదే తీరు...: దాడికి పాల్పడిన వ్యక్తులు రౌడీషీటర్ కొత్త హరీష్, అతని అనుచరులుగా పోలీసులు గుర్తించారు. వీరు గతంలోనూ ఇదే తరహా గొడవలకు పాల్పడ్డారు. ఒంగోలు శివారులోని కిమ్స్ హాస్పిటల్ వద్ద మద్యం మత్తులో తమలోని ఒకరిని విచక్షణారహితంగా చితకబాదారు. అనంతరం అతనిపై మూత్రం పోసి ఆ దృశ్యాలను తమ చరవాణిలో చిత్రీకరించి వికృతానందం పొందారు. అందుకు సంబంధించిన కేసులో ఇప్పటికే నిందితులుగా ఉన్నారు. ఆటోడ్రైవర్ సాయికృష్ణపై దాడికి పాల్పడిన ఉదంతంలో హరీష్‌తో పాటు మరొకరిని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. నేరచరిత్ర కలిగిన వ్యక్తులు నగరం నడిబొడ్డున అర్ధరాత్రివేళ బహిరంగ ప్రదేశంలో మందు పార్టీ చేసుకుంటూ గోల చేస్తున్నా పోలీసు గస్తీ బృందాలు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.





కక్షగట్టి.. ఆకతాయిలకు వదిలేసి

ఒంగోలు నగరానికి సమీపంలో మద్దిపాడు మండలం మల్లవరంలో గుండ్లకమ్మ జలాశయం ఉంది. ఆదివారంతో పాటు, ఇతర సెలవు దినాల్లో ఇక్కడికి సందర్శకులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. వీరి సౌకర్యార్థం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 2009లో తెదేపా ప్రభుత్వం సౌకర్యాల కల్పనకు నిధులు కేటాయించి నిర్మాణాలు చేపట్టింది. రూ.2.63 కోట్లతో ఎనిమిది కాటేజీలు, రెస్టారెంట్, ఈతకొలను ఏర్పాటు చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిపై నిర్లక్ష్యం వహించింది. తెదేపా కట్టిందనే కక్షతో వాటిని గాలికొదిలేసింది. దీంతో ఆ ప్రాంతం ఆకతాయిలకు అడ్డాగా మారింది. రెస్టారెంట్ అద్దాలను కొందరు ధ్వంసం చేశారు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి వీటికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తే సందర్శకులకు ఎంతో మేలు. – ఈనాడు, ఒంగోలు

దొనకొండ భూముల్లో పరిశ్రమలు!

దొనకొండ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం కొలువుదీరాక పరిశ్రమల స్థాపనపై ప్రత్యేక దృష్టిసారించింది. ఇందుకుగాను అందుబాటులో ఉన్న వనరుల వినియోగానికి ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇతర రాష్ట్రాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తోంది. ఈ నేపథ్యంలో ముంబయికి చెందిన ఓ కంపెనీ దొనకొండ మండలంలోని ప్రభుత్వ భూములను రక్షణ, విమాన విడిభాగాలు తయారు చేసే ఓ కంపెనీకి చెందిన ప్రతినిధుల బృందం సభ్యులు మంగళవారం పరిశీలించారు. దొనకొండలో భూముల లభ్యతపై జిల్లా ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్ మోహన్ సదరు కంపెనీ ప్రతినిధులకు వివరించారు. వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయితే నీటి వనరులకు కరవు ఉండదని.. అందుబాటులో రైల్వే, రోడ్డు మార్గాలు ఉన్నట్లు చెప్పారు.

త్వరలో 'దొంగ' పత్రాల పరిశీలన

ఈనాడు కథనానికి స్పందన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పూర్తి పారదర్శకత, అవినీతికి ఆస్కారం లేని విధంగా సదరం ప్రక్రియ కొనసాగాలని ఆదేశాలు జారీ చేసినట్లు జీజీహెచ్ సూపరింటెండెంట్ జి.దుర్గాదేవి తెలిపారు. గత ప్రభుత్వంలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి పింఛన్లు పొందుతున్న వైనంపై 'వైకాపా నేతల దొంగ బుద్ధులు' శీర్షికన 'ఈనాడు'లో మంగళవారం కథనం ప్రచురితమైంది. దీనికి వైద్యాధికారులు స్పందించారు. ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాలను దృష్టిలో ఉంచుకుని ధ్రువీకరణ పత్రాలు పరిశీలించనున్నట్లు సంబంధిత విభాగాలకు లేఖ రాసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రావాల్సి ఉందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించనున్నట్లు ఆమె ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

171 దుకాణాలకు 1,521 దరఖాస్తులు


- ఇప్పటికి రూ. 30 కోట్ల రుసుము

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తుల దాఖలు ఊపందుకుంది. ఈ నెల ఒకటో తేదీ నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమైంది. తొలి నాలుగైదు రోజులు కొంత మందకొడిగా సాగింది. తీవ్ర తర్జనభర్జనలు, సిండికేట్ పంచాయితీల మధ్య ఆదివారానికి కేవలం 560 మాత్రమే అందాయి. తొమ్మిదో తేదీ తుది గడువు కావడంతో చివరి రెండు రోజుల్లో ఎక్కువ వస్తాయని అధికారులు అంచనా వేశారు. అందుకు అనుగుణంగానే సోమవారం రాత్రి ఎనిమిది గంటల సమయానికి జిల్లాలోని 171 మద్యం దుకాణాలకు 1,521 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని 20 దుకాణాలకు 113 మంది పోటీ పడుతున్నారు. చీమకుర్తి ప్రాంతంలోని దుకాణాలకు గిరాకీ అత్యధికంగా ఉంది. ఆ మున్సిపాలిటీ పరిధిలోని అయిదింటికి 45, గ్రామీణ ప్రాంతంలోని మరో నాలుగింటికి 47 వచ్చాయి. దాఖలుకు మంగళవారం తుది గడువు కావడంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దరఖాస్తుల ద్వారానే జిల్లా నుంచి ప్రభుత్వానికి ఇప్పటికే రూ.30 కోట్ల ఆదాయం సమకూరింది.



మార్కాపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద దరఖాస్తుల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు

మళ్లీ నేల చూపులే నిమ్మ



- భారీగా తగ్గిన ధరలు

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే:

రైతులతో నిమ్మ మార్కెట్ జూదమాడుతోంది. ధరలు పెరిగినట్లే పెరగడం.. అంతలోనే దిగజారడం వంటి పరిస్థితులతో వారికి దిగ్గుతోచకుంది. కొద్ది రోజులుగా ఈ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. గత నెలలో కిలో రూ.80 పలికింది. ప్రస్తుతం ఒక్కసారిగా రూ.40కు పడిపోయింది. దీంతో కమీషన్ వ్యాపారులు ఎగుమతులు నిలిపేశారు. దుకాణాల్లోనే నిల్వలు ఉండిపోయాయి. హనుమంతునిపాడు మండలం నుంచి కనిగిరి కమీషన్ మార్కెట్‌కు గతంలో నిత్యం నాలుగు లారీల వరకు సరకు రవాణా అయ్యేది. ప్రస్తుతం ఒక లారీకే పరిమితమైంది.



చెన్నై, బెంగళూరు, మార్కెట్‌లకు కృష్ణా, నెల్లూరు జిల్లాల నుంచి సరకు భారీగా తరలివెళ్తుండటం.. ముంబాయి మార్కెట్‌కు మహారాష్ట్ర నుంచి సరకు వస్తుండటంతో కనిగిరి ప్రాంతం నుంచి ఎగుమతులు నిలిచిపోయాయి. ఈ పరిస్థితులతో రైతులు తోటల్లో కోతలు నిలిపేశారు.

చట్టమిక్కడ చుట్టు బండలు

- అడ్డదారిలో తనిఖీలు 'జీరో'
- సరిహద్దులు దాటుతున్న రాళ్లు
- సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు



కనిగిరి, న్యూస్‌టుడే:

కనిగిరి ప్రాంతంలోని కొందరు గ్రానైట్ లీజుదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పదుల సంఖ్యలో క్వారీల నిర్వాహకులు యథేచ్ఛగా తవ్వకాలు సాగిస్తున్నారు. వీటిలో కొన్నింటికి అసలు ఎటువంటి అనుమతులూ లేవు. అయినా ఇష్టారీతిన తవ్వకాలు సాగిస్తున్నారు. ఆపై అడిగేవారెవరు లేకపోవడంతో అడ్డదారిలో ఇతర జిల్లాలకు రాళ్లను అక్రమంగా తరలిస్తున్నారు. జీరో బిల్లు(అసలు బిల్లులు లేకుండా)తో రవాణా సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

రాళ్లపై కానరాని అంకెలు...: కనిగిరి మున్సిపాలిటీ, చింతలపాలెం, శంకవరం, తదితర ప్రాంతాల్లో ఆరు గ్రానైట్ క్వారీల్లో తవ్వకాలకు అనుమతులున్నాయి. మరో ఇరవైకి పైగా క్వారీల్లో అనధికారికంగా కార్యకలాపాలు సాగుతున్నాయి. నిర్వాహకులు నిబంధనల ప్రకారం రెండు, మూడు హెక్టార్లను లీజుకు తీసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం అంతకుమించి క్వారీయింగ్ చేస్తున్నారు. క్వారీ నుంచి వెలికితీసిన తర్వాత తరలించేందుకు ప్రతి రాయికి ఒక సంఖ్య కేటాయించాల్సి ఉంటుంది. ఇక్కడ కొన్నింటికి మాత్రమే అవి కనిపిస్తున్నాయి. మిగతా వాటికి ఆ ఊసే ఉండటం లేదు. ఇలా ప్రతి రోజూ 15 లారీల వరకు తాడిపత్రి, అనంతపురం, కర్నూలుకు తరలిస్తున్నారు.

ఆ మార్గంలో అడిగేవారే ఉండరు...

గ్రానైట్ రాళ్లను రాజమార్గంలో కాకుండా అడ్డదారుల్లో తాము అనుకున్న చోటికి కొందరు చేరవేస్తున్నారు. ఇందుకుగాను కనిగిరి, చినారికట్ల, హనుమంతునిపాడు, వేములపాడు, కంభం తదితర ప్రాంతాల రోడ్లను ఎంచుకుంటున్నారు. ఈ మార్గాల్లో చెక్‌పోస్టులు, తనిఖీ చేసే అధికారులు ఎవరూ లేకపోవడం ఓ కారణం. ఒక్కో లారీపై 70- 80 టన్నుల బరువున్న రాళ్లను తరలిస్తుండటంతో ప్రభుత్వ ఖజానాకు చిల్లిగవ్వ ఆదాయం సమకూరక పోగా.. ఆయా దారులు ఛిద్రమవుతున్నాయి. రాళ్లను వెలికితీసే సమయంలోనూ డినోటర్లు పెట్టి పేలుస్తుండటంతో దుమ్ము ధూళి పెద్దఎత్తున ఎగిసి పడుతోంది. సమీపంలోని వ్యవసాయ పొలాలు, రోడ్లు, ఇళ్లపై పడుతుండటంతో రైతులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

తనిఖీలు చేస్తాం.. చర్యలు తీసుకుంటాం...:

క్వారీ యజమానులు తరలించే ప్రతి రాయికి సంఖ్య ఉండాలి. అలా లేకుంటే అది నేరమే అవుతుంది. అనుమతికి మించి క్వారీయింగ్ చేయడం, రాయల్టీ చెల్లించకుండా తరలించడం చట్ట ప్రకారం తప్పు. అటువంటి లారీలను సీజ్ చేస్తాం. క్వారీల్లో తనిఖీలు సాగిస్తాం. – విష్ణువర్ధన్, భూగర్భ గనుల శాఖ ఏడీ మార్కాపురం



- **ప్రాంతం:** కనిగిరి మున్సిపాలిటీ, చింతలపాలెం, శంకవరం
- **మొత్తం క్వారీలు:** సుమారు 30 (వీటిలో కొన్నింటికి మాత్రమే అనుమతులున్నాయి)
- **ఎక్కడెక్కడికి రవాణా:** తాడిపత్రి, అనంతపురం, కర్నూలు
- **రవాణా:** ప్రతి రోజూ 15 లారీలు
- **ఒక్కో లారీపై రాళ్ల బరువు:** 70-80 టన్నులు
- **దొంగ దారులు:** కనిగిరి, చినారికట్ల, హనుమంతునిపాడు, వేములపాడు, కంభం తదితర ప్రాంతాల మీదుగా ఇతర జిల్లాలకు తరలింపు.
- **దుష్పరిణామం:** రాయల్టీ ఎగవేత.. పల్లె రహదారులు ఛిద్రం



పెద్దకర్మ

పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, విద్యాదాత, దానశీలి,
వేలాది మంది జీవితాలలో వెలుగులు నింపిన మాకు దైవసమానులైన
స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి గారి సతీమణి

శ్రీమతి మాగుంట పార్వతమ్మ గారు

మాజీ పార్లమెంట్ సభ్యురాలు & మాజీ శాసనసభ్యురాలు
25-09-2024న స్వర్గస్తులైనారు.
వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...

సుమాలిని - శివకుమార్‌రెడ్డి
మమతారెడ్డి
అనన్య - అనిష్
దీప్తి - గౌతమ్‌రెడ్డి
స్వాతి-కిరణ్‌రెడ్డి
గీతాలత - శ్రీనివాసులురెడ్డి పార్లమెంట్ సభ్యులు, ఒంగోలు
స్నేహలతారెడ్డి
సుహాసిని - మధుసూదన్‌రెడ్డి
చందన - రాఘవ్‌రెడ్డి
నిఖిల్‌రెడ్డి

మాగుంట సుబ్బరామ్‌రెడ్డి
మరియు మాగుంట కుటుంబం

జననం: 27-07-1947 మరణం: 25-09-2024

పెద్దకర్మ: తేది. 09-10-2024 బుధవారం ఉదయం 11.30 గంటలకు
నెల్లూరు, సరస్వతీనగర్‌లోని 'మాగుంట నివాసం' నందు జరుగును.

(c) eenadu

నీరుగారిన రూ.వంద కోట్ల పథకం

▶ కనిగిరివాసుల్ని వంచించిన వైకాపా ▶ దృష్టి సారిస్తున్న కొత్త పాలకులు



కాశిరెడ్డినగర్ వద్ద అసంపూర్తిగా నీటి ట్యాంకు

న్యూస్‌టుడే, కనిగిరి :

తీవ్ర మంచినీటి ఎద్దడి ఉండే కనిగిరిలో సమస్య తీరాలంటే వేసవి నీటి పథకమే ఉత్తమమని భావించి 2018లో ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టారు. అయితే ఆ తర్వాత ముఖ్యమంత్రి అయిన జగన్ 'రివర్స్' విధానంలో ముందుకెళ్లారు. కనిగిరి మండలం చల్లగిరగల, పట్టణంలోని ఇందిరాకాలనీ, కొత్తూరు వద్ద భారీ ఓవర్‌హెడ్ ట్యాంకులు ఏర్పాటుచేసి అక్కడి నుంచి సాగర్, రామతీర్థం జలాలను పైప్‌లైన్ ద్వారా ఇంటింటికీ కుళాయిల ద్వారా అందించాలని రూపకల్పన చేశారు. ఆ తర్వాత ట్యాంకులను పిల్లర్లు వేసి పునాదుల స్థాయిలో పనులు జరిగాక వైకాపా ప్రభుత్వం చేతులెత్తేసింది. గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో వారు పనులు నిలిపేసి సామగ్రిని సైతం తీసుకెళ్లిపోయారు.

పథకం పూర్తిచేస్తేనే ఓట్లేయండి అంటూ..

నీటి పథకం నిర్మాణానికి ఏసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు నిధులు విడుదల చేసింది. సుమారు 60 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ వేసి పట్టణానికి తాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ సందర్భంగా పథకం పూర్తయితేనే ఓట్లు వేయండి అంటూ అప్పటి వైకాపా ముఖ్యనేతలందరూ ఊదరగొట్టారు. ఉత్తుత్తి మాటలతో అయిదేళ్లు కాలం వెళ్ల దీశారు.

కనిగిరివాసులను నీటి కష్టాలు వీడటం లేదు. అక్కడ నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి 2018 అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.200 కోట్లతో సమ్మర్ స్టోరేజ్ పథకాన్ని స్థానిక పెద్దచెరువుపై ప్రారంభించింది. ఆ తర్వాత కొలువుదీరిన వైకాపా ప్రభుత్వం దీనికి మంగళం పాడి కొత్తగా ఇంటింటికీ కుళాయి అంటూ ఏఐఐబీ పథకాన్ని తెరపైకి తెచ్చింది. దాని నిమిత్తం రూ.103.97 కోట్లతో పథకాన్ని పూర్తి చేస్తున్నామని హడావుడి చేసి అర్ధాంతరంగా నిలిపేసింది. దీంతో ఇది కాస్తా మూన్నాళ్ల ముచ్చటగా మిగిలింది.



ఇలా నీళ్ల ట్యాంకర్లే కనిగిరివాసులకు దిక్కు

రూ.15 కోట్ల చెల్లింపులు నిలిపేసి..

గత ప్రభుత్వం ఇంటింటికీ కుళాయి పథకానికి సంబంధించి గుత్తేదారుడికి రూ. 15 కోట్లు చెల్లించాలి. వాటిని ఆపేయడంతో పనులు నిలిచిపోయాయి. కొత్తగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో దీనిపై దృష్టి సారించాలని స్థానికులు వేడుకుంటున్నారు. ప్రతి రోజు ట్యాంకర్ల పేరుతో రూ. 56 వేలు గుత్తేదారులకు చెల్లిస్తున్నారు. ఇలా ప్రతి ఏటా రూ. కోట్లు వారికి చెల్లించే బదులు కుళాయిల పథకాన్ని ప్రారంభించి పూర్తిచేస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులంటున్నారు. మున్సిపాలిటీకి భారీ ఖర్చు తప్పుతుంది. దీనిపై మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్‌ను వివరణ కోరగా, ప్రస్తుతం నిలిచిపోయిన ఇంటింటికి కుళాయి పథకాన్ని తిరిగి ప్రారంభించే దిశగా కొత్త ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారన్నారు. త్వరలో ఇవి ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు.

నలుగురు ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు

▶ క్రీడాకారిణి మృతి నేపథ్యంలో చర్యలు



ఈనాడులో ప్రచురితమైన కథనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పొన్నలూరు మండలం ముఖ్యమూరివారిపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని మైథిలి మృతి నేపథ్యంలో నలుగురు ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు డీఈవో ఎ.సుభద్ర ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 28న పాఠశాలకు చెందిన బాలికలు పల్నాడు జిల్లా వినుకొండలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి అండర్‌-19 ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొన్నారు. 29న తిరిగి ఇంటికి బయలుదేరిన బాలికలు ఒంగోలు బస్టాండ్‌లో దిగారు. అక్కడి నుంచి ఓ యువకుడి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదం జరిగి మైథిలి మృతి చెందింది. ఈ ఘటనపై కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు డీఈవో మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారితో విచారణ జరిపించారు. క్రీడాకారుల తరలింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోలేదని స్పష్టమైంది. దీంతో జిల్లా స్కూల్‌గేమ్స్ సెక్రటరీగా వ్యవహరిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు, పాఠశాల హెచ్‌ఎం, అక్కడ పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు, క్రీడాకారులతో వినుకొండ వెళ్లిన అవుట్‌సోర్సింగ్ వ్యాయామ ఉపాధ్యాయుడు మొత్తం నలుగురిని సస్పెండ్ చేశారు. దీనిపై శాఖాపరమైన విచారణ కూడా జరుగుతుందని డీఈవో పేర్కొన్నారు.

వర్తమాన అంశాలపై పట్టు అవసరం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతోపాటు, వర్తమాన అంశాలపై పట్టు పెరిగేలా చూడాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కేంద్రీయ విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యాలయ పరిస్థితి, 2024-25లో ప్రవేశాలు మార్గదర్శకాలు, ఇతర సమాచారం తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపల్ ఎం.మనీష్‌కుమార్ పవర్ పాయింట్ ద్వారా వివరించారు. సృజనాత్మకతను గుర్తించి అందుకనుగుణంగా బోధన ఉండాలన్నారు. సమావేశంలో స్టెప్ సీఈవో లోకేశ్వరరావు, డీఎంహెచ్‌వో సురేష్‌కుమార్, రెడ్‌క్రాస్ సంస్థ చెందిన ప్రకాశ్‌బాబు, జవహర్ నవోదయ ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, కేంద్రీయ విద్యాలయం రిటైర్డ్ ప్రిన్సిపల్ సూర్యప్రకాశ్‌రావు, కార్పొరేషన్ డీఈ పద్మజ పాల్గొన్నారు.

పోలీసులమని బెదిరిస్తూ రూ.లక్షల వసూళ్లు

▶ ఉద్యోగాలు, సినిమా అవకాశాలిస్తామని వల

▶ ఇద్దరు నిందితుల అరెస్టు

మద్దిపాడు, న్యూస్‌టుడే: పోలీసులమంటూ బెదిరిస్తూ పలువురు వ్యక్తుల నుంచి రూ. లక్షలు వసూలుచేసిన ఇద్దరు నిందితులను ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. అపరిచిత వ్యక్తులు తనకు ఫోన్లు చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ దొడ్డవరప్పాడు గ్రామానికి చెందిన బెజవాడ రాము గత నెల 20న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ జరిపిన పోలీసులు మంగళవారం బాపట్ల జిల్లా అద్దంకి పట్టణం మారంవారి వీధికి చెందిన పెరసోముల వీరనారాయణ, పెరసోముల సత్యనారాయణలను అరెస్టు చేశారు. అనంతరం వారిని విచారించగా పలు విషయాలు వెల్లడయ్యాయి. డీజీపీ ఆఫీసు నుంచి మాట్లాడుతున్నామని, మీ అవినీతి వ్యవహారం మాకు తెలుసంటూ నిందితులు ఫోన్ చేసి బాధితులను బెదిరించేవారు. గతంలో దొడ్డవరప్పాడు సర్పంచ్ బెజవాడ రామును బెదిరించి రూ. 10 వేలు ఫోన్ పే ద్వారా తీసుకున్నారు.

బాధితుల్లో ఇతర జిల్లాల వాసులు..

సినిమా అవకాశాలిస్తామని విజయనగరం, ఒంగోలు, తెలంగాణ రాష్ట్రంలోని రాచకొండ ప్రాంతాలకు చెందిన వారిని నిందితులు బెదిరించారు. ఈ మేరకు తమ వద్ద నుంచి రూ.40 లక్షల వరకూ వసూలు చేశారంటూ ఒంగోలు నగరానికి చెందిన దంపతులు మద్దిపాడు స్టేషన్‌కు వచ్చి వాపోయారు. విజయనగరానికి చెందిన ఓ యువతి నుంచి రూ.9 లక్షల వరకూ వసూలు చేశారు. నిందితులను మంగళవారం సీతారామపురం కొష్టాలు వద్ద అరెస్టు చేశామని, విచారణ నిర్వహించి పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీకాంత్ బాబు, ఎస్సై శివరామయ్య, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

డీపీవోగా నాయుడు బాధ్యతల స్వీకరణ



డీపీవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పంచాయతీ అధికారులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ అధికారిగా గొట్టిపాటి వెంకట నాయుడు స్థానిక జిల్లా పంచాయతీ కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన అనంతపురం డ్వామా ఫైనాన్స్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై జిల్లాకు వచ్చారు. తొలుత కలెక్టర్ తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుత ఇన్‌ఛార్జి డీపీవో ఉషారాణి నుంచి బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ అధికారులు ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ఒంగోలు
H.No. 7-1004 A & B, 2వ అంతస్థు, హరిహర నగర్, 2వ లైను, మంగమూరు రోడ్డు, ఒంగోలు - 523 002
LiFE Lifestyle for Environment

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 క్రింద పర్యావరణము, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వము ప్రకటన నెం. S.O. 1533 తేది:14-09-2006 మరియు దాని సవరణను అనుసరించి శ్రీమతి వై. అంజనా దేవి వారి బ్లాక్ గ్రానైట్ మైనింగ్, సర్వే నెం.238/పి & 239/పి, శంఖవరం, హెచ్/ఓ మాచవరం గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా నందు 2.416 హెక్టార్లలో తలపెట్టిన బ్లాక్ గ్రానైట్ మైనింగ్ కార్యకలాపాల ప్రతిపాదన కొరకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన జారీచేయబడినది. సదరు ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు ప్రాజెక్టు ప్రతిపాదించిన వారిచే దిగువన ఇవ్వబడిన విధముగా ఉన్నవి.

1.	కంపెనీ పేరు, చిరునామా & ఫోన్ నెంబర్	శ్రీమతి యారాసి అంజనా దేవి యొక్క బ్లాక్ గ్రానైట్ మైన్ డి.నెం.13/481/12, ప్రశాంతి నగర్, తాడిపత్రి, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515411 ఫోన్: 9848126153
2.	ప్రతిపాదిత స్థాపన ప్రదేశము మరియు విస్తీర్ణం	సర్వే నెం.238/పి & 239/పి, శంకవరం హెచ్/ఓ, మాచవరం గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా. భూమి విస్తీర్ణం 2.416 హెక్టార్లు
3.	సంప్రదించవలసిన అధికారిక వ్యక్తి చిరునామా మరియు ఫోన్ నెం.	శ్రీ వై. లక్ష్మీనారాయణ యాదవ్, అధీకృత అధికారి డి.నెం.13/481/12, ప్రశాంతి నగర్, తాడిపత్రి, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515411 ఫోన్: 9848126153
4.	ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	రూ.42 లక్షలు
5.	కార్యకలాపాల రంగం స్వభావం మరియు సామర్థ్యం	బ్లాక్ గ్రానైట్ మైనింగ్ సాలీనా 3,682 క్యూబిక్ మీటర్లు ఓపెన్ కాస్ట్ విధానం ద్వారా
6.	ప్రజాభిప్రాయ సేకరణ తేది సమయం మరియు ప్రదేశం	తేది : 12-11-2024 సమయం: మధ్యాహ్నం గం॥ 12-00 లకు ప్రదేశం : ప్రతిపాదిత ప్రాజెక్టు స్థలం దగ్గర సర్వే నెం.238/పి & 239/పి, శంఖవరం, హెచ్/ఓ మాచవరం గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా
7.	ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు, సదరు ప్రాజెక్టు డ్రాఫ్ట్ EIA రిపోర్టు మరియు దాని యొక్క ఎగ్జిక్యూటివ్ సమ్మరి (తెలుగు & ఇంగ్లీషు) ప్రజలకు అందుబాటులో ఈ క్రింది కార్యాలయాల్లో ఉంచడమైనది. ఎ. కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, ప్రకాశం జిల్లా. బి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, జిల్లా పరిషత్, ప్రకాశం జిల్లా. సి. రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, కనిగిరి, ప్రకాశం జిల్లా. డి. జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ప్రకాశం జిల్లా. ఇ. మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ. ఎఫ్. జోనల్‌ఆఫీస్-విజయవాడ, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ. జి. ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (IRO), MoEF&CC, విజయవాడ. హెచ్. ప్రాంతీయ కార్యాలయం - ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఒంగోలు. ఐ. తహసిల్దారు వారి కార్యాలయం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా. జె. గ్రామ సచివాలయం, శంఖవరం, హెచ్/ఓ మాచవరం గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా	

ప్రజల సలహాలు అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు ఇబ్బందులు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 30 రోజుల లోగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు, నిర్వాసితులు, పర్యావరణ బృందాలు & చేపట్టబోయే ఈ ప్రాజెక్టు ద్వారా ప్రభావితం చెందే ప్రజానీకం మరియు ఇతరులతో సహా తమ సలహాలను / అభ్యంతరాలను / వ్యాఖ్యలను roogl-ee1@appcb.gov.in కు ఈ-మెయిల్ ద్వారా లేదా వ్రాత పూర్వకముగా ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారికి పంపవచ్చును మరియు పైన తెలుపబడిన తేది, సమయం మరియు ప్రదేశము నందు బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో కూడా పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవలసినదిగా కోరడమైనది.

ప్రదేశం : ఒంగోలు
తేది : 08-10-2024

సం/- పర్యావరణ ఇంజనీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం: ఒంగోలు
H.No. 7-1004 A & B, 2వ అంతస్థు, హరిహర నగర్, 2వ లైను, మంగమూరు రోడ్డు, ఒంగోలు - 523 002
LiFE Lifestyle for Environment

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 క్రింద పర్యావరణము, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వము ప్రకటన నెం. S.O. 1533 తేది:14-09-2006 మరియు దాని సవరణను అనుసరించి శ్రీమతి వై. అంజనా దేవి వారి బ్లాక్ గ్రానైట్ మైనింగ్, సర్వే నెం.104/1పి & 229/పి, శంఖవరం, హెచ్/ఓ మాచవరం గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా నందు 3.067 హెక్టార్లలో తలపెట్టిన బ్లాక్ గ్రానైట్ మైనింగ్ కార్యకలాపాల ప్రతిపాదన కొరకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన జారీచేయబడినది. సదరు ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు ప్రాజెక్టు ప్రతిపాదించిన వారిచే దిగువన ఇవ్వబడిన విధముగా ఉన్నవి.

1.	కంపెనీ పేరు, చిరునామా & ఫోన్ నెంబర్	శ్రీమతి వై. అంజనా దేవి యొక్క బ్లాక్ గ్రానైట్ మైన్ డి.నెం.13/481/12, ప్రశాంతి నగర్, తాడిపత్రి, అనంతపురం జిల్లా ఆంధ్రప్రదేశ్-515411 ఫోన్: 9848126153
2.	ప్రతిపాదిత స్థాపన ప్రదేశము మరియు విస్తీర్ణం	సర్వే నెం.104/1పి & 229/పి, శంకవరం హెచ్/ఓ, మాచవరం గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా. భూమి విస్తీర్ణం 3.067 హెక్టార్లు
3.	సంప్రదించవలసిన అధికారిక వ్యక్తి చిరునామా మరియు ఫోన్ నెం.	శ్రీ వై. లక్ష్మీనారాయణ యాదవ్ అధీకృత అధికారి తాడిపత్రి, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515411 ఫోన్: 9848126153
4.	ప్రతిపాదిత ప్రాజెక్టుకు కేటాయించిన పెట్టుబడి	రూ.55 లక్షలు
5.	కార్యకలాపాల రంగం స్వభావం మరియు సామర్థ్యం	బ్లాక్ గ్రానైట్ మైనింగ్ సాలీనా 8,071 క్యూబిక్ మీటర్లు ఓపెన్ కాస్ట్ విధానం ద్వారా
6.	ప్రజాభిప్రాయ సేకరణ తేది సమయం మరియు ప్రదేశం	తేది : 12-11-2024 సమయం: ఉదయం గం॥ 10-30 ని॥ లకు ప్రదేశం : ప్రతిపాదిత ప్రాజెక్టు స్థలం దగ్గర సర్వే నెం.238/పి & 239/పి, శంఖవరం, హెచ్/ఓ మాచవరం గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా
7.	ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించిన వివరములు, సదరు ప్రాజెక్టు డ్రాఫ్ట్ EIA రిపోర్టు మరియు దాని యొక్క ఎగ్జిక్యూటివ్ సమ్మరి (తెలుగు & ఇంగ్లీషు) ప్రజలకు అందుబాటులో ఈ క్రింది కార్యాలయాల్లో ఉంచడమైనది. ఎ. కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, ప్రకాశం జిల్లా. బి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, జిల్లా పరిషత్, ప్రకాశం జిల్లా. సి. రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, కనిగిరి, ప్రకాశం జిల్లా. డి. జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ప్రకాశం జిల్లా. ఇ. మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ. ఎఫ్. జోనల్‌ఆఫీస్-విజయవాడ, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ. జి. ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్ (IRO), MoEF&CC, విజయవాడ. హెచ్. ప్రాంతీయ కార్యాలయం - ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ఒంగోలు. ఐ. తహసిల్దారు వారి కార్యాలయం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా. జె. గ్రామ సచివాలయం, శంఖవరం, హెచ్/ఓ మాచవరం గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా	

ప్రజల సలహాలు అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు ఇబ్బందులు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 30 రోజుల లోగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు, నిర్వాసితులు, పర్యావరణ బృందాలు & చేపట్టబోయే ఈ ప్రాజెక్టు ద్వారా ప్రభావితం చెందే ప్రజానీకం మరియు ఇతరులతో సహా తమ సలహాలను / అభ్యంతరాలను / వ్యాఖ్యలను roogl-ee1@appcb.gov.in కు ఈ-మెయిల్ ద్వారా లేదా వ్రాత పూర్వకముగా ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారికి పంపవచ్చును మరియు పైన తెలుపబడిన తేది, సమయం మరియు ప్రదేశము నందు బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో కూడా పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవలసినదిగా కోరడమైనది.

ప్రదేశం : ఒంగోలు
తేది : 08-10-2024

సం/- పర్యావరణ ఇంజనీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

'వెలిగొండ' బాధ్యత ముఖ్యమంత్రిదే

▶ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర నేత రామకృష్ణ

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని అఖిలపక్ష నాయకులు అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు, పునరావాస సమస్యలపై సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తి కోసం ఇంకా ఎన్నేళ్లు ఎదురుచూడాలని ఆయన ప్రశ్నించారు. 11 ముంపు గ్రామాల ప్రజలను ఆదుకోవాల్సిన పాలకవర్గాలు వారికి ఆర్‌ఆర్ ప్యాకేజీ కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు చెప్పిన మాటకు కట్టుబడి దీన్ని పూర్తి చేయాలన్నారు. మార్కాపురం జిల్లాను త్వరగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చని వారిపై పోరాటం చేయాలన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎంతో ఉపకరించే ఈ ప్రాజెక్టుకు ఎందుకు నిధులు కేటాయించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.సైదా మాట్లాడుతూ గతంలో తెదేపా, వైకాపాలు ఈ ప్రాజెక్టును పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశాయన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి హనీఫ్ మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.వీరారెడ్డి, సీపీఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



మృతుడు వెంకట చెన్నయ్య

పెద్దారవీడు, న్యూస్‌టుడే: అప్పుల బాధతో విష రసాయనం తాగి ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన పెద్దారవీడు మండలంలోని సిద్దినాయునిపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...గ్రామానికి చెందిన రుద్రపాటి వెంకట చెన్నయ్య (64) వ్యవసాయం నిమిత్తం అప్పులు చేయగా, సరైన దిగుబడులు రాక, మనస్తాపానికి గురై మంగళవారం పొలం వద్దే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఇతనికి బ్యాంకుల్లో రూ.రెండు లక్షల రుణాలు, బయట వ్యక్తుల వద్ద సుమారు రూ.8 లక్షల మేర అప్పులున్నాయని, మృతుని కుటుంబ సభ్యులిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం



జయరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న అదనపు ఎస్పీ అశోక్‌బాబు

టంగుటూరు, కొండపి గ్రామీణం: న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ హెడ్ కానిస్టేబుల్ గాయపడి, చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ సంఘటన కొణిజేడు-ఒంగోలు మార్గంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కొండపి మండలం పెరిదేపికి చెందిన జి.జయరావు ఒంగోలులో నివసిస్తూ టంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం కందులూరుకు కేసు నిమిత్తం వెళ్లారు. రాత్రి ఏడు గంటలకు కొణిజేడు రోడ్డు నుంచి ఒంగోలుకు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఎదురుగా వచ్చే వాహనం కాంతి కళ్లపై పడటంతో తన వాహనం అదుపుతప్పి గుంతల్లో పడిపోయారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గుర్తించి ఒంగోలు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతిచెందారు. మృతదేహాన్ని రిమ్స్‌కి తరలించారు. పోస్టుమార్టం అనంతరం అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సింగరాయకొండ, తాలూకా సీఐలు హజరత్తయ్య, అజయ్‌కుమార్, టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు, ఆర్‌ఐ రమేష్‌కృష్ణ జయరావు మృతదేహానికి నివాళులర్పించారు. మంగళవారం మృతదేహాన్ని స్వగ్రామం తీసుకు రాగా కొండపి ఎస్సై ప్రేమ్‌కుమార్‌తో పాటు సిబ్బంది నివాళులర్పించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

మద్దిపాడు : గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందారు. ఈ సంఘటన ఏడుగుండ్లపాడు - వెంకటరాజుపాలెం మధ్యలోని ఐషర్ షోరూం వద్ద సోమవారం రాత్రి చోటు చేసుకుంది. హైవే పోలీసుల కథనం ప్రకారం.. సోమవారం రాత్రి పదకొండున్నర గంటల సమయంలో గుంటూరు - ఒంగోలు రహదారిలో ఐషర్ షోరూం వద్ద ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని ఓ వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ మేరకు అందిన సమాచార మేరకు మద్దిపాడు ఎస్సై శివరామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

అలుగును వేటాడిన కేసులో ముగ్గురి అరెస్టు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: అలుగును వేటాడి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎఫ్‌ఎస్‌వో ఎస్.కె మునీర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... ఈ నెల 5న వన్యప్రాణులను వేటాడుతున్నట్లు వచ్చిన సమాచారంతో కర్నూలు-గుంటూరు రహదారి సమీపంలోని చిన్న గుడిపాడు వద్ద తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో దోర్నాలకు చెందిన మండ్ల పెద్దన్న, దోర్నాలలోని సుందరయ్యకాలనీకి చెందిన మంద బాబురావు, జమ్మిదోర్నాలకు చెందిన చాట్ల దానమయ్య అనుమానాస్పదంగా తిరుగుతుండగా, వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా అలుగును వేటాడి అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించినట్లు వివరించారు. ప్రగళ్లపాడు చెంచుకాలనీకి చెందిన కుడుముల బయన్న, చిలకచెర్లకు చెందిన దాసరి బుడ్డన్న పరారీలో ఉన్నారని తెలిపారు. ముగ్గురు నిందితులను మంగళవారం న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, రిమాండ్ విధించినట్లు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 525 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.90/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 123, రిటైల్ లైవ్ - 145, చికెన్ విత్ స్కిన్ - 210, చికెన్ స్కిన్‌లెస్- 239

డెంగీ దోమలపై కీటక శాస్త్ర బృందం పరిశీలన

ఒంగోలు నగరం: జిల్లాలో డెంగీ కేసులు పెరిగిన నేపథ్యంలో మలేరియా విభాగం ప్రత్యేక దృష్టి పెట్టింది. దోమలతోపాటు, ఇతర దోమల లార్వాను ప్రయోగశాలలో పరీక్ష చేసేందుకు కీటకశాస్త్ర అధ్యయన బృందం జిల్లాకు వచ్చింది. నగరంలో రెండు వారాల క్రితం ఓ బాలికకు డెంగీ సోకినట్లు నిర్ధరణ అయిన నేపథ్యంలో గుంటూరు జోనల్ మలేరియా కార్యాలయం నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ జి.వీర్రాజు బాలిక నివాసం ఉన్న ఇంటిని పరిశీలించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్ ఆయనకు వ్యాధుల పరిస్థితిని వివరించారు. గత ఏడాది జనవరి నుంచి డిసెంబర్ వరకు 250 డెంగీ కేసులు నమోదు కాగా, ఈ ఏడాది సెప్టెంబర్ ఆఖరు వరకు 250 కేసులు వచ్చినట్లు వివరించారు. దోమ లార్వాను సేకరించి లేబోరేటరీలో పరీక్షించనున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. సబ్ యూనిట్ అధికారులు వెంకారెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్లలో రాయితీపై టమోటా విక్రయాలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని రైతు బజార్లలో మంగళవారం నుంచి రాయితీపై టమోటా కిలో రూ.50 చొప్పున విక్రయిస్తున్నట్లు సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. కుటుంబానికి 2 కిలోల టమోటా మాత్రమే ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు తప్పకుండా ఆధార్ లేదా రేషన్‌కార్డు కాపీను కౌంటర్ నందు చూపించాలని కోరారు. ఈ మేరకు జిల్లావాసులు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

REAL ESTATE

ఒంగోలు, M.M. రోడ్డు, OPS స్కూల్ మెయిన్ రోడ్డుకు దగ్గర, తూర్పు ముఖం గల 54 గదుల స్థలం డెవలప్‌మెంట్‌కు ఇవ్వబడును. నోబ్రోకర్స్, డైరెక్ట్ పార్టీ అనుభవం కల వారికి మాత్రమే, ✆ : 7981573728.

LAND FOR SALE

మార్కాపురం - రైల్వేస్టేషన్‌కు 4 కిలోమీటర్లు, వెలిగొండ ప్రాజెక్టుకు 13 కి.మీ. దూరంలో పెద్దయానవరం గ్రామంలో 27 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకం. ✆ 98495 79789.

TO LET

ఒంగోలు, రంగారాయుడు చెరువు, అయ్యప్పస్వామి గుడి దగ్గర, II ఫ్లోర్, 3BHK ఫ్లాట్, పార్కింగ్ గలది. ఉద్యోగస్తులు, ఫ్యామిలీకి అద్దెకు ఇవ్వబడును. అద్దె : 15 వేలు, ✆ : 9949334817.

JOBS

Wanted Field Executives for Central Govt. Projects Sal: 30K Q: Dip. / Degree, Other Posts - Q: 10th / Inter / ITI Exam at Vizag ✆ 7207946889, 7207646889.

కావలెను. తాపీ మేస్త్రీలు. వికారాబాద్, పల్నాడు రైలు ఆఖరి స్టాప్ వద్ద పనిచేయడానికి రోజువారి కూలీపై విల్లా గ్రూప్ హౌసింగ్ వెంచర్‌కు కావలెను. ✆ 9849078571.

మణిపాల్‌లో ఇంటి వద్దనే ఉండి వంట పని చెయ్యడానికి ఏబాదరబంధీ లేని వంట పని మనిషి కావలెను. సెల్ : 9399973768, 9491666047.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసి ప్రకటనకర్త ను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

హరేకృష్ణ హోంకేర్. విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. ✆ 96405 28899, 96406 48899.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: మినిమం ఇంటర్ అయిన, వయస్సు: 23 to 30, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి. సంప్ర: 8328419980.

ఈనాడు క్లాసిఫైడ్స్: అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

మార్కాపురం
•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

తెలంగాణ డీఎస్సీలో తర్లుపాడు యువతి ప్రతిభ


సయ్యద్ రహిమూన్

మార్కాపురం పట్టణం: తెలంగాణ డీఎస్సీలో తర్లుపాడుకు చెందిన సయ్యద్ రహిమూన్ సత్తాచాటి రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు సాధించారు. మంగళవారం విడుదల చేసిన ఈ ఫలితాల్లో నాన్‌లోకల్ కేటగిరి కింద సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయిని(ఉర్దు)గా ఆమె ఎంపికయ్యారు. ఆమె తండ్రి సయ్యద్ అల్లాభక్షు టైలర్ కాగా.. తల్లి అమీనాబి గృహిణీ. పట్టుదలతో చదివి తెలంగాణలో ఉద్యోగం సాధించడం పట్ల పలువురు ఆమెను అభినందించారు.


ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి, తెదేపా నాయకులు

ఆర్టీసీ సేవలు స్వదినియోగం చేసుకోవాలి

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ఆర్టీసీ డిపోకు మంజూరైన ఇంద్ర బస్సులను మంగళవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణలో ముందుగా బస్సుల వద్ద కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కత్తిరించారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి స్వయంగా బస్సును నడిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం పొదిలి డిపోకు కొత్త బస్సులు మంజూరు కావడం హర్షణీయమన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ ధనలక్ష్మి, సిబ్బంది, తెదేపా నాయకులు ఓబులరెడ్డి, ఖుద్దూస్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం: మార్కాపురం మండలంలోని కోలభీమునిపాడు- జమ్మనపల్లె గ్రామాల మధ్య వెలసిన ముద్దసానమ్మ గండి అమ్మవారు దేవాలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆయన సతీమణి వసంత లక్ష్మి, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పుల్లలచెరువు: రూ.2లక్షల రూపాయలతో అలకరించిన అమ్మవారు


పొదిలిలో కామాక్షిదేవిగా..


మార్కాపురం పట్టణం: సంతానలక్ష్మీగా..


బేస్తవారపేటలో లలితాదేవిగా..


కంభం : పార్వతీదేవిగా వాసవీమాత

అభయమివ్వు ధనలక్ష్మీ

న్యూస్‌టుడే బృందం: దసరా శరన్నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆరోరోజైనా మంగళవారం దోర్నాలలో భ్రమరాంబిక అమ్మవారు మహాలక్ష్మిదేవిగా.. బేస్తవారపేటలోని శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరీదేవి అమ్మవారు లలితాదేవిగా.. పొదిలిలో వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు కామాక్షిదేవిగా.. మార్కాపురంలోని ప్రముఖ చెన్నకేశవస్వామి ఆలయంలోని రాజ్యలక్ష్మీ అమ్మవారు సంతానలక్ష్మీగా భక్తులకు దర్శనమిచ్చారు. కొమరోలులోని శ్రీదేవీ భూదేవీ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సూర్య ప్రభ వాహనంపై దేవదేవుని ఊరేగింపు నిర్వహించారు. పుల్లలచెరువులోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అమ్మవారిని రూ.2 లక్షల రూపాయలతో ధనలక్ష్మిగా అలకరించారు.


కొమరోలులో సూర్య ప్రభ వాహనంపై దేవతామూర్తులు..

రేపు మండల సర్వసభ్య సమావేశం

కంభం: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఈ నెల 10న ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వీర భద్రాచారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు

పుల్లలచెరువు: ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడిని పొందవచ్చని పుల్లలచెరువు వ్యవసాయాధికారిని నిర్మలాదేవి అన్నారు. మండల కేంద్రం సమీపంలోని రైతుల పంట పొలాలను మంగళవారం ఆమె పరిశీలించారు.



మద్యం దుకాణాలకు 104 దరఖాస్తులు

మార్కాపురం, పొదిలి, న్యూస్‌టుడే: మార్కాపురం ఎక్సైజ్‌శాఖ పరిధిలోని మార్కాపురం అర్బన్, మార్కాపురం మండలం, పెద్దారవీడు, దోర్నాల మండలాల పరిధిలో ఉన్న 13 మద్యం దుకాణాలకు మంగళవారం నాటికి 104 దరఖాస్తులు వచ్చినట్లు సీఐ ఎం.వెంకటరెడ్డి చెప్పారు. మార్కాపురం అర్బన్‌లో నాలుగు మద్యం దుకాణాలకు 11 దరఖాస్తులు, మండలంలోని 3 దుకాణాలకు 11 దరఖాస్తులు, పెద్దారవీడు మండలంలో ఉన్న మూడు మద్యం దుకాణాలకు 36, పెద్దదోర్నాలలో ఉన్న మూడు మద్యం దుకాణాలకు 46 దరఖాస్తులు వచ్చినట్లు సీఐ తెలిపారు. ఈనెల 9వ తేదిలో మద్యం దుకాణాలకు దరఖాస్తు గడవు ముగుస్తుందన్నారు.

❖ పొదిలి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని 16 మద్యం దుకాణాలకు సుమారు 40 వరకు దరఖాస్తులు అందినట్లు పొదిలి సీఐ టి.అరుణకుమారి తెలిపారు.

మరుగుదొడ్లు లేక ప్రజల అవస్థలు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి నగర పంచాయతీగా రూపాంతరం చెందిన మౌలిక సదుపాయాల కల్పనకు నోచుకోవడం లేదు. పెద్దబస్టాండ్, చిన్నబస్టాండ్, విశ్వనాథపురం కూడలి ప్రాంతాల్లో నిత్యం ప్రజలతో రద్దీగా ఉంటుంది. ఆయా ప్రాంతాల్లో ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం శౌచయాలను ఏర్పాటు చేయకపోవడంతో అత్యవసర సమయంలో వారు ఇబ్బంది పడుతున్నారు. మహిళల బాధలైతే వర్ణనాతీతం. గతంలో కొందరు రాజకీయ అండ చూసుకొని పెద్దబస్టాండ్‌లోని వంతెన పక్కనే ఉన్న సులభ్ కాంప్లెక్స్ నిర్వాహకులను బెదిరించి స్థలం కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. మూత్రశాలల గదులను సైతం రెండుమార్లు పగులగొట్టారు. దీంతో అవి నిరూపయోగంగా మారాయి. పెద్దబస్టాండ్‌లో పాత సులభ్‌కాంప్లెక్స్ ఉన్న ప్రదేశంలో వాటిని పునరుద్ధరించాలని.. లేకుంటే ఆర్‌అండ్‌బీ విశ్రాంతి గృహం పక్కనే ఉన్న స్థలంలో, చిన్నబస్టాండ్‌లో, విశ్వనాథపురంలో సులభ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై నగర పంచాయతీ కమిషనరు పి.శ్రీనివాసరావును వివరణ కోరగా.. పెద్దబస్టాండ్‌లో శౌచయాలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.


నిరూపయోగంగా పెద్ద బస్టాండ్‌లోని శౌచలయాలు









మార్కాపురం
•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

రోగులకు పండ్ల పంపిణీ

కంభం, న్యూస్‌టుడే : గిద్దలూరు శాసన సభ్యుడు ముత్తుముల అశోక్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భూతపాటి సొసైటీ అధ్యక్షుడు దానియేల్ మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనాథలకు ఆహార పొట్లాలు అందించారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాయితీపై విత్తనాలు: మార్కాపురం: రైతులకు రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోనున్నట్లు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం శనగలు జెజీ-11 రకం క్వింటా రూ.9,400 పూర్తి ధర ఉందన్నారు. రైతుకు రాయితీపై 7,050కు లభిస్తుందన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

మర్రిపూడి: మండలంలోని శివరాయుని పేటకు చెందిన తరిమెల్ల ఎపాఫ్రా జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. గ్రామానికి చెందిన ఈ బాలిక గుంటూరు లయోల పబ్లిక్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 6న చెన్నైలో 21వ ఆల్ ఇండియా కరాటే పోటీల్లో ద్వితీయ స్థానం సాధించింది. నిర్వాహకుల చేత ప్రశంసాపత్రం అందుకున్నాడు. దీంతో పలువురు అతడిని అభినందించారు.

పాఠశాల వజ్రోత్సవాలకు విరాళం



పి.శ్రీనివాసులు

తర్లుపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన తర్లుపాడులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 75 వసంతాల సందర్భంగా నిర్వహించనున్న వజ్రోత్సవ వేడుకలకు పూర్వ విద్యార్థి రూ.1,00,075 నగదును విరాళం ప్రకటించారు. కొనకనమిట్ల మండలం రేగుమానుపల్లె గ్రామం పావులూరు శ్రీనివాసులు 1987-88 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేశారు. ఆయన ప్రస్తుతం విజయవాడలోని ఏపీబీటీ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఛైర్మన్‌గా పనిచేస్తున్నారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చదువుకున్న పాఠశాలలో శాశ్వత అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అవుతానని ఆయన చెప్పారు.





బాణసంచా దుకాణాల ఏర్పాటుకు నిబంధనలు తప్పనిసరి

మార్కాపురం, న్యూస్‌టుడే: దీపావళి పర్వదినం సందర్భంగా మార్కాపురంలో ఏర్పాటు చేయనున్న బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను మంగళవారం అధికారులు పరిశీలించారు. ఉప కలెక్టర్ సహధిత్ వెంకట త్రివినాగ్, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్తు అధికారులతో కలిసి మార్కాపురం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, ఎస్వీకేపీ డిగ్రీ కళాశాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఉప కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా అనుమతి తీసుకున్న దుకాణాల యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. నీటి సౌకర్యం వారే ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ సుబ్బారావు, పట్టణ ఎస్సై సైదుబాబు, విద్యుత్తు ఏడీఈ సీయానాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఉప కలెక్టర్ సహధిత్ వెంకట త్రివినాగ్

మురుగు.. కదలదు ముందుకు..



రామాయణకండ్రికలో నిలిచిన మురుగు నీరు

పొదిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాదాలవారి పాలెం పంచాయతీ పరిధిలో రామాయణ కండ్రిక మండల పరిషత్తు పాఠశాల వద్ద మురుగు కాలువ పూడిపోవడంతో ఇళ్లల్లోని వాడుక నీరు నిలిచిపోతోంది. దీంతో దుర్వాసన వెదజల్లుతూ.. దోమలకు ఆవాసంగా మారింది. పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గత కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి నెలకొనడంతో దోమల తీవ్రత వల్ల కాలనీవాసులు రోగాల పాలవుతున్నారు. అధికారులు స్పందించి కాలువలో పూడుక తీయించి మురుగు నీరు పారుదలకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.





అపూర్వ కలయిక.. ఆనంద వీచిక..

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం మండలంలోని గజ్జలకొండ గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించుకున్నారు. గ్రామంలోని పాఠశాల ఈ వేడుకకు వేదికైంది. 2008-09 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన వారందరూ 15 ఏళ్ల కిందట ఒక్కచోట చేరారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రోజంతా సంతోషంగా గడిపారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువలు, పూలమాలలతో సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి రూ.25 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిన్న నాగులుమరా, వీరనారాయణ, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల బృంద చిత్రం



(c) eenadu

మార్కాపురం
•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

బాధ్యతల స్వీకరణ

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: కొనకనమిట్ల ఈవోఆర్డీగా శ్రీదేవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ముండ్లమూరు మండలంలో ఈవోఆర్డీగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న జనార్దన్ ముండ్లమూరుకు బదిలీ అయ్యారు. బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ మండలాభివృద్ధికి కృషిచేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.



ఈవోఆర్డీ శ్రీదేవి

భాజపా నాయకుల సంబరాలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: హరియాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో భాజపా విజయం సాధించింది. దీంతో గిద్దలూరులోని ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. రాచర్ల గేటు వద్ద కేక్ కోసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, పాలనపై నమ్మకంతోనే హరియాణలో భాజపా విజయం సాధించిందని తెలిపారు. కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకుడు డా. జె. వి. నారాయణ, ఎం. శ్రీనివాసులు, ఎం. రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.



రాచర్ల గేటు వద్ద కేక్ కోస్తున్న భాజపా నాయకులు

తీగలేరు కాలువ పరిశీలన

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: వర్షాలు కురిసినప్పుడు వాగుల ద్వారా చిన్నగుడిపాడు చెరువుకు నీరు చేరేది. అయితే వాగులపై వెలిగొండ తీగలేరు కాలువను నిర్మించడంతో గుడిపాడు చెరువుకు నీరు చేరడం లేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై సమాచారం అందుకున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, జిల్లా అధ్యక్షుడు జయంతి బాబు మంగళవారం తీగలేరు కాలువను పరిశీలించారు. ప్రత్యామ్నాయ మార్గాలతో చెరువుకు నీరు వచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కంభాలపాడులో కొండచిలువ కలకలం

కంభాలపాడు (పొదిలి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కంభాలపాడు గ్రామంలో ఇళ్ల మధ్య కొండచిలువ సంచరిస్తుండడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్థానికంగా ఓ ఇంటి ఆవరణలో ఉన్న ప్రహరీ ఫెన్సింగ్‌లో ఇరుక్కుపోయిన ఏడు అడుగుల కొండ చిలువను గ్రామస్థులు గుర్తించారు. అనంతరం అటవీ సిబ్బందికి సమాచారమివ్వడంతో వారు అక్కడకు చేరుకుని దానిని బంధించి కొండ ప్రాంతంలో వదిలిపెట్టారు.

పొలం పిలుస్తోందితో రైతులకు లాభాలు

బేస్తవారపేట, పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పొలం పిలుస్తోంది కార్యక్రమంతో రైతులకు అనేక ప్రయోజనాలు ఉన్నట్లు గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాకుడు బాలాజీ నాయక్ తెలిపారు. మండలంలోని చిన్న ఓబినేనిపల్లి, పెద్ద ఓబినేనిపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా వరి పొలాలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పెద్ద ఓబినేనిపల్లి సర్పంచి వెంకటేశ్వర్లు, ఏవో మెర్సీ, ఉద్యానశాఖ అధికారిణి శ్వేత తదితరులు పాల్గొన్నారు. ❖ పంటలకు ఆశించిన తెగుళ్లను కషాయాలతో నివారించవచ్చని మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్‌నాయక్ తెలిపారు. నల్లగుంట్ల, కొర్రప్రోలు పంచాయతీల్లో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన కంది, పత్తి, మిరప పంటలను పరిశీలించారు.



బేస్తవారపేట: చిన్న ఓబినేనిపల్లిలో వరి పొలాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ బాలాజీ నాయక్, ఏవో మెర్సీ

ఉప సర్పంచులకు శిక్షణ

మార్కాపురం, పెద్దదోర్నాల, కంభం, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి సర్పంచులు, ఉప సర్పంచుల తోడ్పాటు అవసరమని మార్కాపురం ఇన్‌ఛార్జి ఎంపీడీవో వై. భాగ్యవతి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం మార్కాపురం మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు చెందిన ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు పంచాయతీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, తీర్మానాలు, విధులు, నిధులు రాబట్టే మార్గాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రజలతో ఎన్నికైన ప్రజాప్రతినిధులందరూ గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ జేఈ విజయమోహన్‌రాజా, ఏపీవో జీవరత్నం, మండలంలోని ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ❖ కంభం మండల పరిషత్తు కార్యాలయంలో ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు పంచాయతీల పాలన, ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ తదితర విషయాలపై శిక్షణ ఇచ్చారు. ❖ పెద్దదోర్నాల ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ ఉపసర్పంచి, వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.



మార్కాపురం: సదస్సులో పాల్గొన్న ఉప సర్పంచులు, వార్డు సభ్యులు

రెవెన్యూ దస్త్రాల తనిఖీ

మర్రిపూడి, న్యూస్‌టుడే: మండలంలోని ఫ్రీ హోల్డ్ భూములను మంగళవారం డిప్యూటీ కలెక్టర్ ఎంవీఎస్. లోకేశ్వరరావు పరిశీలించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సన్నమూరు, తిప్పలదేవిపల్లి గ్రామాల రెవెన్యూ దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఆ భూముల రైతులను కలిసి విచారించారు. వారి అవసరాల నిమిత్తం క్రయ విక్రయాలు జరిగినట్లు గుర్తించామన్నారు. మండలంలో 102.35 ఎకరాల భూములు ఫ్రీహోల్డ్ కింద రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. వీటి విషయంలో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణాధికారిగా నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్వాలా నరసింహారావు, సర్వేయర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









































కనిగిరి

•కనిగిరి • దర్శి • కొండపి

మేమున్నాం.. మీకు తోడుగా.. కనిగిరి : 8008574114, దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే:

సమస్య: మండలం కేంద్రంలో మురుగు కాల్వల పనులు నాలుగేళ్ల కిందట నిలిచి పోయాయి. వర్షం కురిసి ప్రతిసారి మురుగు నీరు ఇళ్లలోకి చేరుతుంది. అధికారులు చర్యలు తీసుకోగలరు.
– ఎ.కేశవరావు, గ్రామస్థుడు

సమాధానం: నిధుల కొరతతో పనులు నిలిచాయి. నిధులు మంజూరు కాగానే కాల్వలు మూసివేసి పనులు పూర్తి చేస్తాం. – శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

మర్రిపూడి, న్యూస్‌టుడే:

సమస్య: మండలంలోని పన్నూరు బీసీకాలనీలో కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. వర్షం కురిస్తే నీరు రోడ్డుపైనే నిలిచిపోతుంది. బ్రహ్మయ్య, స్థానికుడు

సమాధానం: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వెంటనే పారిశుద్ధ్య పనులు చేయిస్తాం.
– సాంబశివరావు, ఈవోఆర్డీ

పీసీపల్లి, న్యూస్‌టుడే:

సమస్య: మండలంలోని తలకొండపాడు ఎస్సీ కాలనీ నివాసాలకు విద్యుత్తు సరఫరా అయ్యే పరివర్తకం తీగలు తక్కువ ఎత్తులో ఉన్నాయి. ఇది రహదారి, నివాసాలకు పక్కనే ఉండడం వల్ల చిన్నారులు, మూగజీవాలు ప్రమాదం బారినపడే అవకాశం ఉంది. తీగలు ఎత్తుకు పెంచి కంచె వేయాలి. –స్థానికులు

సమాధానం: సిబ్బందిని పంపించి తక్షణం చర్యలు తీసుకుంటాం.
–లక్ష్మీరాజేష్, విద్యుత్తు, ఏఈ విద్యుత్తు

శంకరాపురం(ముండ్లమూరు), న్యూస్‌టుడే:



సమస్య: మండలంలోని శంకరాపురం ప్రధాన వీధిలో వర్షం కురిసినప్పుడల్లా సీసీరోడ్డుపై నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గ్రామస్థులు ఆ నీటిలోనే నడవాల్సి వస్తోంది. మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలి. – నారాయణ, శంకరాపురం

సమాధానం: సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తాం. – ఆర్.జనార్దన్, ఎంపీడీవో

బదిలీ ఉద్యోగులకు సన్మానం

హనుమంతునిపాడు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అయిదేళ్లుగా పనిచేస్తున్న సిబ్బంది బదిలీ కాగా, వారిని కార్యాలయ సిబ్బంది మంగళవారం వీడ్కోలు పలుకుతూ సన్మానించారు. ఏవో కృష్ణారావు సింగరాయకొండకు, సీనియర్, జూనియర్ సహాయకులు పి.మధుసూధన్‌రెడ్డి ఎస్.రఘురామ్‌లు వెలిగండ్ల మండలానికి బదిలీ అయ్యారు. నూతనంగా నెల్లూరు జిల్లా నుంచి ఇక్కడికి వచ్చిన ఎంపీడీవో ఎం.రంగసుబ్బారాయుడిని సిబ్బంది సన్మానించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కొండపి గ్రామీణం: నూతన విద్యుత్తు లైన్లు ఏర్పాటులో భాగంగా బుధవారం పెట్లూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు ఏఈ కుంచాల కోటయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెట్లూరు, చవటపాలెం, కోయవారిపాలెం, దాదా నాయుడు పాలెం, గుర్రపడియ, మూగచింతల, తాటాకులపాలెం, చిన్నకండ్లగుంట, పోలిరెడ్డిపాలెం గ్రామాల్లో ఉదయం 7 నుంచి 9 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పట్టణ సుందరీకరణే లక్ష్యం

❑ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణకూ పెద్దపీట
❑ 'న్యూస్‌టుడే'తో కనిగిరి మున్సిపల్ కమిషనర్ డానియేల్ జోసెఫ్

ముఖాముఖి



కనిగిరి పట్టణ సుందరీకరణే తమ లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ కూరపాటి డానియేల్ జోసెఫ్ తెలిపారు. ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఎక్కడా ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. పారిశుద్ధ్యం మెరుగుకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఇంకా పట్టణంలోని వివిధ సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను ఆయన 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో వెల్లడించారు. – న్యూస్‌టుడే, కనిగిరి

?: న్యూస్‌టుడే: పట్టణంలో నీటి ఎద్దడి ఎలా అధిగమిస్తారు?

✓: కమిషనర్: పట్టణంలో నీటి ఎద్దడి వాస్తవమే. నిత్యం 140 ట్రిప్పులు తోలుతున్నాం. ఒక్కో రోజుకే గుత్తేదారుడికి రూ.56 వేలు నీటి సరఫరాకు చెల్లిస్తున్నాం. అందుకే కుళాయిల ద్వారా స్వచ్ఛమైన సాగర్ నీటిని ఇంటింటికీ సరఫరా చేయాలనుకుంటున్నాం. వార్డుల్లో గతంలో పైపులైన్లు వేశారు. అవి చాలా వరకు నిరుపయోగంగా మారాయి. వాటిని బయటకు తీసి తప్పు పడితే మరమ్మతులు చేసి వాటి ద్వారా ప్రజలకు సాగర్ జలాలను అందించనున్నాం. దర్శి వద్ద పైపులైన్, మోటార్లు సైతం బాగు చేయించాం. నెల రోజుల్లో ప్రజలకు శుద్ధజలం అందిస్తాం.

?: రోడ్ల పక్కన ఆక్రమణలు తొలగించడం సాధ్యమేనా..?

✓: పట్టణ సుందరీకరణ కోసం రూ. 2 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే పనులు ప్రారంభిస్తాం. రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలను ఆ శాఖ అధికారులు తొలగించనందున ఇబ్బందిగా ఉంది. వాటిని తొలగిస్తే రోడ్డుకిరువైపులా దుకాణాలు లేకుండా చేస్తాం. ఎవరూ ఆక్రమించడానికి లేదు. తాత్కాలికంగా పెట్టిన దుకాణాలను తొలగిస్తాం.

?: అక్రమ లేఅవుట్లు ఎన్ని గుర్తించారు?

✓: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో 70 వరకు అక్రమ లేఅవుట్లు ఉన్నాయి. గతంలో 60 లేఅవుట్లలో వేసిన వెంచర్లను తొలగించి వాటిని స్వాధీనం చేసుకున్నాం. మరో పది గుర్తించాం. వాటిని కూడా స్వాధీనం చేసుకుంటాం. ప్లాన్ అప్రూవల్ లేని వెంచర్లలోని ప్లాట్లను ఎవరూ కొనుగోలు చేయవద్దు. అలాంటి వాటికి మున్సిపాలిటీ పరంగా సౌకర్యాలు కల్పించరు.

?: రహదారులపై కుక్కలు, ఆవులు, పందుల బెడద నివారణకు తీసుకునే చర్యలు?

✓: పట్టణంలో కుక్కల బెడదపై ప్రజల నుంచి అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయి. రెండు, మూడు రోజుల్లో కుక్కలు పట్టేవాళ్లను రప్పిస్తున్నాం. వేరో చోటకు తరలిస్తాం. పందుల పెంపకం దారులు పట్టణానికి దూరంగా ఉంచుతున్నారు. ఆవులు, కోడెల బెడద ఎక్కువగా ఉంది. కొన్ని సందర్భాల్లో అవి పొడుచుకొని జనంపైకి వస్తున్నాయి. రోడ్లపైనే పడుకుని రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇప్పటికే పశువుల యజమానులకు నోటీసులు ఇచ్చాం. రెండు, మూడు రోజుల్లో వారు స్పందించకుంటే పశువులన్నింటినీ గోశాలలకు తరలిస్తాం.



నడిరోడ్డుపై ఎద్దుల పోట్లాట

?: వర్షాలు పడినప్పుడు కాలువలు పొంగుతున్నాయి.. ఈ సమస్యకు పరిష్కారం చూపుతారా?

✓: మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులు రెగ్యులర్ వారు ముగ్గురు. ఒప్పంద పద్ధతిలో 80 మంది, కొవిడ్ కార్మికులు 13 మంది ఉన్నారు. వీరికి ప్రతి నెలా రూ.29 లక్షలు జీతం చెల్లిస్తున్నాం. ప్రతి సంవత్సరం బ్లీచింగ్, ఇతర పారిశుద్ధ్య పనులకు సుమారు రూ. 4 లక్షల వరకు ఖర్చు చేస్తున్నాం. డంపర్‌బిన్లు, కొనుగోలు చేస్తున్నాం. మురుగు కాలువల్లో పూడిక తీతకు, డ్రైనేజీల నిర్మాణాలకు, పాతవి మరమ్మతుల కోసం రూ.33 లక్షల నిధులు ఉన్నాయి. వాటిని వెచ్చిస్తాం.



రహదారిపైనే నిలిచిన మురుగు నీరు

?: ప్రజా విజ్ఞప్తులపై తక్షణ స్పందన ఉందా?

✓: ప్రజా ఫిర్యాదులపై వెంటనే స్పందించి సమస్యను అప్పటికప్పుడు పరిష్కరిస్తాం. ఎవరైనా సమస్యలు వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చు. లేకుంటే పుర సేవ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చు. వాటిలో శాఖల వారీగా విభజించి పరిష్కారానికి చొరవ తీసుకుంటాం.

గింజలురాని మొక్కజొన్న పంటపై శాస్త్రవేత్తల ఆరా

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రం తాళ్లూరుతోపాటు, కొత్తపాలెం, మాధవరం, కొర్రపాటివారిపాలెం, శివరాంపురం గ్రామాలకు చెందిన రైతులు సుమారు 1500 ఎకరాల్లో ఖరీఫ్‌లో మొక్కజొన్న సాగు చేశారు. కంకులు సరిగా రాక పోవడం, గింజలు తక్కువగా ఉండడంతోపాటు తాలుగా ఉన్నందున రైతులు నష్టాల్లో మునిగి పోయే పరిస్థితి నెలకొంది. కల్తీ విత్తనాల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని ఇటీవల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం గుంటూరు లాంఫాంతో పాటు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రవేత్తలు డా.సీవీసీఎం. రెడ్డి, డా.దయాకర్, పలువురు అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కజొన్న పంటను పరిశీలించారు. కంకులు చిన్న పరిమాణంలో ఉన్నట్లు రైతులు వారి దృష్టికి తీసుకొచ్చారు. విత్తనాలతో పాటు ఇతర రకాల క్షేత్రాలను కూడా పరిశీలించారు. సాగు, ఇతర వివరాలను నమోదు చేసుకున్నారు. పంట నష్టాలకు కారణాలను జిల్లా ఉన్నతాధికారికి నివేదిస్తామని శాస్త్రవేత్తలు చెప్పారు. మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు, వీఏఏలు నాగరాజు నాయక్, వెంకట్రావు, ఆశోక్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



కేపీపాలెం వద్ద మొక్కజొన్న చేనును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు డా.సీవీసీఎం.రెడ్డి, దయాకర్ తదితరులు

పంచాయతీల అభివృద్ధికి సమష్టి కృషి

దర్శి, న్యూస్‌టుడే: గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కనిగిరి డీఎల్‌డీవో శ్రీనివాసరెడ్డి సూచించారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ సుధారాణి అధ్యక్షతన ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం జరిగింది. డీఎల్‌డీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పథకాల అమలు వంటి వాటిని సక్రమంగా నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ సుదర్శన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ● ముండ్లమూరు: పంచాయతీల అభివృద్ధిలో అంతా భాగస్వాములు కావాలని ఎంపీడీవో రావూరి జనార్దన్ సూచించారు. ముండ్లమూరు మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పనులను సర్పంచితో పాటు ఉపసర్పంచి, వార్డు సభ్యులు పరిశీలించాలన్నారు. నిధుల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఏపీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎల్‌డీవో శ్రీనివాసరెడ్డి

నేత్రపర్వం.. శ్రీవారి బ్రహ్మోత్సవం

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అయిదో రోజు మంగళవారం స్వామి వారిని ప్రత్యేక ఆభరణాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. దంపతులు శ్రీనివాసుడికి సామూహిక వ్రతాలు నిర్వహించారు. మహిళలు శ్రీనివాసుని మహత్యం గురించి చదివి వినిపించారు. అనంతరం స్వామి వారికి పల్లకి సేవ, ఊయల సేవలు నిర్వహించారు. భక్తులకు దేవస్థానం కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు.



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

అడ్డదారిలో జోరుగా.. ప్రమాదకరంగా..



చీమకుర్తి ప్రాంతం నుంచి నిత్యం అధిక సంఖ్యలో టిప్పర్లలో గ్రానైట్ రాళ్లు తరలిపోతున్నాయి. మద్దిపాడు మండలం గుళ్లాపల్లి వద్ద ఉన్న పారిశ్రామిక కారిడార్ వద్దకు, బల్లికురవ ప్రాంతంలో ఉన్న పాలిషింగ్ యూనిట్లకు తరలిస్తుంటారు. అక్కడకు వెళ్లేందుకు సంతనూతలపాడు, ఒంగోలు, మద్దిపాడుల మీదుగా అనువైన రహదారి ఉంది. పోలీసులు, ఇతర అధికారులు తనిఖీలు చేస్తారనే కారణంతో చీమకుర్తి, గుంటిగంగవైపు కొండ ప్రాంతాల నుంచి పల్లామల్లి, గాడిపర్తివారిపాలెం, దొడ్డవరం, వెల్లంపల్లి మీదుగా తరలిస్తున్నారు. ఇటువైపుగా తనిఖీలు జరిగేందుకు అవకాశాలు తక్కువ. దీంతో గ్రానైట్ వ్యాపారులకు ఈ దారి రాచబాటలా మారింది. టిప్పర్లలోకి లోడ్ చేసిన రాళ్లు జారిపడేలా ప్రమాదకరంగా ఉండడంతో ఈ ప్రాంత ప్రజలు, వివిధ రకాల వాహనాల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. అక్రమాలకు చెక్‌పెట్టి ప్రమాదాలకు తావులేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, తాళ్లూరు

చూర పొగాకు విక్రయాలు

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరు పొగాకు బోర్డులో పొగాకు చూర బేళ్ల విక్రయాలు మంగళవారం నిర్వహించారు. బోర్డు పరిధిలోని గ్రామాల రైతులు 522 బేళ్లను తీసుకురాగా 404 బేళ్లను వివిధ కంపెనీలు కొనుగోలు చేశాయి. 118 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. గరిష్ఠ ధర రూ.157 పలకగా.. కనిష్ఠ ధర రూ.60 పలికిందని వేలం కేంద్ర నిర్వాహకుడు అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

కనిగిరికి త్వరలో సాగర్ జలాలు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి మున్సిపాలిటీకి త్వరలో రామతీర్థం, సాగర్ నీటిని సరఫరా చేయనున్నట్లు ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం కొనకనమిట్ల మండలం చినారికట్ల వద్ద పంపుహౌస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనిగిరికి నాలుగేళ్లుగా సాగర్ నీటి సరఫరా నిలిచిపోయిందన్నారు. దర్శి కెనాల్ నుంచి చినారికట్ల పంపుహౌస్ ద్వారా మున్సిపాలిటీకి నీటి సరఫరా జరిగేదన్నారు. మరమ్మతుల కారణంగా పథకం నిలిచి పోయిందన్నారు. మున్సిపాలిటీ నిధులతో మరమ్మతులు చేయించి, మోటార్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రామతీర్థం నీరు మాత్రమే సరఫరా అయ్యేదని, త్వరలో సాగర్ జలాలు కూడా సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రెడ్డం తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చినారికట్ల వద్ద పంపుహౌస్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి తదితరులు

ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలన

మర్రిపూడి, న్యూస్‌టుడే: మండలంలోని ఫ్రీ హోల్డ్ భూములను మంగళవారం డిప్యూటీ కలెక్టర్ ఎంవీఎస్.లోకేశ్వరరావు పరిశీలించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సన్నమూరు, తిప్పలదేవిపల్లి గ్రామాల రెవెన్యూ దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్ చేయించుకునే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఆ భూముల రైతులను కలిసి విచారించారు. వారి అవసరాల నిమిత్తం క్రయ విక్రయాలు జరిగినట్లు గుర్తించామన్నారు. మండలంలో 102.35 ఎకరాల భూములు ఫ్రీహోల్డ్ కింద రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. వీటి విషయంలో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణాధికారిగా నియమించినట్లు తెలిపారు. వారి వెంట తహసీల్దార్ జ్వాలా నరసింహారావు, సర్వేయర్లు పాల్గొన్నారు.

దరఖాస్తు ప్రక్రియలో ఒత్తిళ్లు ఎదురైతే ఫిర్యాదు చేయండి

కనిగిరి: కనిగిరి ఎక్సైజ్ శాఖ పరిధిలో మద్యం దుకాణాలకు జరుగుతున్న దరఖాస్తుల ప్రక్రియను మార్కాపురం ఎక్సైజ్ ఏఈఎస్ డి.బాలయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కాపురం ఏఈఎస్ పరిధిలో 68 దుకాణాలకు 369 దరఖాస్తులు వచ్చాయన్నారు. కనిగిరి పరిధిలో 19 దుకాణాలకు 151 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఎలాంటి ఒత్తిళ్లు లేవన్నారు. ఏవైనా ఇబ్బందులుంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. కనిగిరి రూరల్ పరిధిలో దరఖాస్తులు తక్కువగా ఉన్నాయని ఎవరైనా ఆసక్తి ఉంటే చేసుకోవచ్చన్నారు. ఎక్సైజ్ సీఐ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

మర్రిపూడి: మండలంలోని శివరాయునిపేటకు చెందిన తరిమెల్ల ఎపాఫ్రా జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. గ్రామానికి చెందిన ఈ బాలిక గుంటూరు లయోల పబ్లిక్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 6న చెన్నైలో 21వ ఆల్ ఇండియా కరాటే పోటీల్లో ద్వితీయ స్థానం సాధించింది. నిర్వాహకుల చేత ప్రశాంశ పతకం అందుకున్నాడు. దీంతో పలువురు అతడిని అభినందించారు.

రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరం

కనిగిరి, న్యూస్‌టుడే: రైతులు ఎప్పటికప్పుడు సాంకేతిక సమాచారాన్ని తెలుసుకోవాలని జిల్లా వనరుల కేంద్రం శిక్షణ సమన్వయకర్త ఎస్. రామ్మోహన్ తెలిపారు. మంగళవారం మండలంలోని చినఅలవపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయశాఖ, జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతులకు వ్యవసాయ, ఉద్యాన పంటల్లో చేపట్టాల్సిన యజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఏవోలు వి.శేషమ్మ, పి. జోత్స్నదేవి పాల్గొన్నారు. ● కురిచేడు: రైతులంతా ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఏవో మధుబాబు సూచించారు. పడమర గంగవరం, అలవలపాడు గ్రామాల్లో కంది, పత్తి, మిర్చి పంటలను పరిశీలించారు. ● టంగుటూరు: శనగ పంటలో విత్తన శుద్ధి అత్యంత కీలకమని వ్యవసాయాధికారిణి స్వర్ణలత పేర్కొన్నారు. వల్లూరులో డాక్టర్ విజయమాధవి తదితరులు పాల్గొన్నారు. ● దర్శి: ఆలస్యంగా వరి సాగు చేసే రైతులకు ఎన్ఎల్ఆర్ 33982 రకం విత్తనాలు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని ఏవో బాలకృష్ణానాయక్ తెలిపారు. పెద ఉయ్యాలవాడ, కొర్లమడుగు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



కనిగిరి: పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రామ్మోహన్, వ్యవసాయ అధికారులు, సిబ్బంది



టంగుటూరు: శ్రీమహాలక్ష్మీదేవిగా వల్లూరమ్మ



పెద్దకండ్లగుంటలో పార్వతీ దేవికి రూ.10 లక్షలతో..



తాళ్లూరు: కనకదుర్గమ్మగా గంగాభవాని అమ్మవారు



తాళ్లూరు: మహాలక్ష్మి రూపంలో వాసవీమాత



సింగరాయకొండలో చెట్టు మహాలక్ష్మమ్మకు అలంకరణ



ముండ్లమూరు: ధనలక్ష్మిగా భ్రమరాంబ



సీఎస్‌పురం: భైరవకోనలో గజలక్ష్మీదేవిగా త్రిముఖ దుర్గాంబ



పామూరులో భువనేశ్వరిదేవిగా వాసవీమాత



సీఎస్‌పురంలో మహాలక్ష్మీదేవిగా పెద్దమ్మతల్లి

సిరుల తల్లి.. కల్పవల్లి

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన మంగళవారం కొండపి, దర్శి, కనిగిరి నియోజకవర్గాల్లోని పలు ఆలయాల్లో అమ్మవార్లను కరెన్సీ నోట్లు, వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. మహాలక్ష్మి, ధనలక్ష్మి, కనకదుర్గ, కాత్యాయనీదేవి, గజలక్ష్మీదేవి, భువనేశ్వరి దేవిగా, అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పలు ఆలయాల్లో సామూహిక వ్రతాలు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయం నుంచే ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. జరుగుమల్లి మండలం కామేపల్లి పోలేరమ్మ ఆలయంలో తెదేపా సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
–న్యూస్‌టుడే, బృందం



దర్శి: కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సామూహిక వ్రతాలు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

హనుమంతునిపాడు: సీజనల్ వ్యాధులపట్ల గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి సందీప్ సూచించారు. మంగవారం హెచ్‌ఎంపాడు ఆసుపత్రిలో ఆరోగ్య, ఆశ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు జ్వరాలు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో వివరాలు సేకరించి సమీక్ష నిర్వహించారు.

విధుల్లో ఉండగా కానిస్టేబుల్‌కు అస్వస్థత

కనిగిరి: విధుల్లో ఉన్న కానిస్టేబుల్ రవికుమార్ తీవ్ర అస్వస్థతకు గురైన పరిస్థితి మంగళవారం పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే..పీసీపల్లి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే రవికుమార్ కొన్ని రోజులుగా పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్నారు. స్థానిక వైఎస్సార్ రోడ్డులో విధుల్లో ఉండగా ఒక్కసారిగా నోటిలో నుంచి నురగ వచ్చి స్పృహ తప్పి రోడ్డుపై పడిపోయారు. స్థానిక సీహెచ్‌సీలో చేర్పించగా సీఐ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్ పరామర్శించి మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు.

లారీ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

కనిగిరి: మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం సమీపంలోని జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లో కెళితే.. స్థానిక ఓ హోటల్‌లో పనిచేస్తున్న వెంకటేశ్వర్లు, వలి మండలంలోని సుల్తాన్‌పురానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కనిగిరి నుంచి చెన్నైకు నిమ్మకాయల లోడుతో వెళ్తున్న లారీ ఢీకొంది. తీవ్ర గాయాలైన వారిని 108 వాహనంలో కనిగిరి కమ్యూనిటీ వైద్యశాలకు తరలించారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీరామ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మారెళ్ల సచివాలయంలో చోరీ

మారెళ్ల(ముండ్లమూరు): గ్రామ సచివాలయంలో దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని మారెళ్ల సచివాలయంలో సోమవారం రాత్రి తలుపుల తాళాలు పగులగొట్టి అందులో ఉన్న రెండు కంప్యూటర్ మానిటర్లు, ఒక సీపీయూను ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం సచివాలయ సిబ్బంది వచ్చి చూసి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఏఎస్సై వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి ఎస్సై పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మద్యం సీసాల పట్టివేత

కురిచేడు: పొట్లపాడుకు చెందిన పోతిరెడ్డి రమణారెడ్డి మంగళవారం కురిచేడులోని మద్యం దుకాణం నుంచి 40 సీసాలు కొనుగోలు చేసి, ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని, అతడిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ విఘ్నేష్ తెలిపారు. ● పొన్నలూరు: వెల్లటూరుకు చెందిన పొటకరి వెంకటేశ్వర్లు నుంచి 18 సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనుక్ తెలిపారు. ●కొండపి గ్రామీణం: కొండపికి చెందిన కె.వెంకటేశ్వర్లు నుంచి పది మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రేమ్‌కుమార్ తెలిపారు. ● పామూరు: మండలంలోని బొట్లగూడూరులో 45 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని మహిళపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.కిశోర్‌బాబు తెలిపారు. ● కనిగిరి: స్థానిక శంకవరంలో 26 మద్యం సీసాలు పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీరాం తెలిపారు.

సెల్ టవర్ నిర్మాణ పనుల అడ్డగింత

కనిగిరి: పట్టణంలోని శివనగర్ కాలనీ సమీపంలో సెల్ టవర్ నిర్మాణ పనులను స్థానికులు మంగళవారం అడ్డుకున్నారు. గృహాల మధ్య నిర్మించడం ఏమిటని ఆందోళనకు దిగారు. గతంలో కూడా ఇదే విధంగా యంత్రాలతో నిర్మించేందుకు వస్తే అడ్డుకున్నామని, యంత్రాలను తిప్పి పంపారు.

పెట్టుబడి పెరిగి.. దిగుబడి తగ్గి

● ధర బాగున్నా వరి ఫలసాయం అంతంతమాత్రమే


న్యూస్‌టుడే, తాళ్లూరు

జిల్లాలోకెల్లా మూడు సీజన్లలో పంటలు పండే ప్రాంతం తాళ్లూరు. ఖరీఫ్‌లో ఇక్కడి రైతులు సుమారు మూడువేల ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. ఇరవై రోజుల నుంచి వరి కోతలు జరుగుతున్నాయి. ఒక ఎకరా పంట సాగు కోసం రూ.30 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. కౌలుదారులకు మరో రూ.పది వేలు అదనంగా ఖర్చయింది. అధిక మంది రైతులు ఎకరాకు సరాసరి 28 బస్తాలు (76 కిలోలు) వంతున దిగుబడి సాధించారు. ప్రస్తుతం బస్తా ధర రూ. 1500లు చొప్పున కొనుగోలు చేస్తున్నారు. వీటిని విక్రయిస్తే ఎకరాకు రూ.42 వేల వరకు ఆదాయం రాగా, కౌలు రైతులకు కేవలం రూ.రెండు వేలే మిగులుతోంది. దీంతో రైతులు తగిన ఫలసాయం రాలేదంటున్నారు.




శివరాంపురం వద్ద ధాన్యం రాశి

వాతావరణం అనుకూలించక..



గిట్టుబాటు అవుతుందనే ఆశతో బోర్ల కింద వరి సాగు చేపట్టాం. నీటి తడులు అవసరమైన సమయంలో బోర్ల ద్వారా నీరందక పోవడం, సెగ గాలులు కూడా వీయడంతో పంట కొంత మేర దెబ్బతింది. ఆ తర్వాత వర్షాలు బాగా కురవడంతో బెట్టకు వచ్చిన వరి పంటకు జీవం వచ్చి కోలుకుంది. మేము నాలుగు ఎకరాల్లో వరి వేసి రూ.లక్షకు పైగా పెట్టుబడులు పెట్టాం. ప్రస్తుతం ఎకరన్నర మేర కోతలు పూర్తి చేశాం. నలభై బస్తాల వరకు దిగుబడి వచ్చింది. వీటిని విక్రయిస్తే రూ. 60 వేల వరకు వస్తాయి. మొత్తంగా చూస్తే పెట్టుబడులే తప్ప ఆదాయం లేదు. – ఎం.శివన్నారాయణ, రైతు, శివరాంపురం

గతం కంటే ఆదాయం తగ్గింది..



నాలుగు నెలలపాటు ఎంతో కష్టపడి వరి సాగు చేశాం. పంట మధ్య దశలో ఉండగా. . వాతావరణం సరిగా అనుకూలించక పోవడంతో ఇబ్బందులకు గురయ్యాం. రెండెకరాల్లో పంట వేశాం. రూ.యాభైవేలకు పైగా పెట్టుబడులు పెట్టాం. యాభై బస్తాలు వచ్చాయి. వీటిని విక్రయించడం వల్ల రూ.75 వేలకు వచ్చాయి. పెట్టుబడులుపోనూ రూ.20 వేలు మాత్రమే ఆదాయం వచ్చింది. గతేడాది రూ.40 వేలకుపైగా ఆదాయం వచ్చింది.
–ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, రైతు, కొత్తపాలెం

(c) eenadu

కనీస వేతనాల అమలుకు వినతి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: కనీస వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలు తీసుకెళ్లాలని ఆరోగ్యమిత్ర, సీపీడబ్ల్యూఎస్ పథకం కార్మికులు జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఏళ్లుగా పనిచేస్తున్నా జిల్లాలో కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. సంఘం అధ్యక్షురాలు మల్లిక ధ్యాన, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు పరిశీలన

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: తిమ్మసముద్రంలో ఈ-పంట నమోదు ప్రక్రియను తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తాము సాగు చేసిన పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు. తద్వారా ప్రభుత్వం ఇచ్చే రాయితీ పథకాలు అందుతాయన్నారు. మండల వ్యవసాయాధికారి వెంకట్రావు, వీఆర్వో సుబ్బారామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

పొగాకు చూర విక్రయాలు

టంగుటూరు, న్యూస్‌టుడే: టంగుటూరు వేలం కేంద్రంలో మంగళవారం పొగాకు చూర అమ్మకాలు నిర్వహించారు. ఆ పరిధిలోని రైతులు 522 బేళ్లు తీసుకురాగా... వ్యాపారులు 404 కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 118 బేళ్లు తిరస్కరించారు. కిలో గరిష్ఠ ధర రూ.157... కనిష్ఠం రూ.60 పలికినట్లు వేలం కేంద్రం నిర్వాహకుడు అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు.

కుటుంబ కలహాలతో బలవన్మరణం

చీమకుర్తి, న్యూస్‌టుడే: బి.గుడిపాడుకు చెందిన ఎం.గంగాధర్ (40) అనే వ్యక్తి... తన ఇంట్లోనే ఉరి వేసుకుని మంగళవారం ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఒంటరిగా ఉంటున్న ఆయన... మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు. సీఐ ఎం.సుబ్బారావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేశారు.

వైకాపా తప్పు... స్వచ్ఛతకు తుప్పు

• వినియోగించకుండానే తుక్కులో కలిసిన వాహనాలు • ఎస్సీ యువతకు ఉపాధి దూరం



మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయంలో తుక్కుగా మారిన విద్యుత్తు ఆటోలు

న్యూస్‌టుడే – ఒంగోలు గ్రామీణం

అటు పల్లెల్లో స్వచ్ఛత ఇటు ఎస్సీ యువతకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో అప్పటి తెదేపా ప్రభుత్వం ఇచ్చిన పథకాన్ని... తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించింది. దీంతో రూ.లక్షల విలువైన వాహనాలు తుప్పుపట్టి ఆయా మండల కేంద్రాల్లో తుక్కులా దర్శనమిస్తున్నాయి. మరోవైపు ఎస్సీ యువత ఉపాధి అవకాశాలు కోల్పోయారు.

ఉభయతారకంగా లక్ష్యం...

2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వం పల్లెల్లో పారిశుద్ధ్య పనులకు పెద్ద పీట వేసింది. ఆ క్రమంలోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల పరిధిలో 110 గ్రామాల్లో వీటిని నిర్మించింది. ఒక్కో నిర్మాణానికి రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలు వెచ్చించింది. ఈ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ, తరలింపునకు విద్యుత్తు ఆటోలు; పారిశుద్ధ్య పనుల నిర్వహణకు మండలానికి ఒక్కో యూనిట్ కింద గ్రెయిన్ క్లీనింగ్ మెషిన్ (కాలువ శుభ్రత యంత్రం), ట్రాక్టర్ మంజూరుకు నిర్ణయించింది. ఈ వాహనాలను నేషనల్ షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎస్‌ఎఫ్‌డీసీ) ద్వారా... ఆయా ప్రాంతాల్లో అర్హులైన ఎస్సీ యువతకు కేటాయించేలా చర్యలు తీసుకుంది. దీనివల్ల వారికి ఉపాధి కల్పనతో పాటు... ఇటు పల్లెలు స్వచ్ఛంగా ఉంటాయని భావించింది.

గత పాలకులు నీరుగార్చారిలా...

కార్పొరేషన్ ద్వారా 2018-19 మధ్య తొలి విడతగా వచ్చిన 117 వాహనాలను లబ్ధిదారులకు అందజేశారు. రెండో విడతగా మిగతా యూనిట్లు రాగా... ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పంపిణీ నిలిచిపోయింది. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం... పథకాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయింది. గత ఐదేళ్లుగా ఆయా మండల కార్యాలయాల ఆవరణలో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ... రూ.లక్షల విలువైన వాహనాలు తుప్పుపట్టి పూర్తిగా దెబ్బతిన్నాయి. చెత్త సంపద కేంద్రాల నిర్వహణను సైతం గాలికొదిలేయడంతో అవి నిరుపయోగంగా మారాయి. పంచాయతీలకు వచ్చిన ఆర్థిక సంఘం నిధులు లాక్కోవడంతో కాలువల శుభ్రతకు నిధుల్లేక పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసింది.



ప్రగతి భవన్ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న కాలువ శుభ్రత యంత్రాలు

500 యూనిట్లు మంజూరు...

అప్పట్లో ఉమ్మడి ప్రకాశం ఆధారంగా ఎన్‌ఎస్‌ఎఫ్‌డీసీ ద్వారా 500 యూనిట్లు మంజూరు చేశారు. వీటిలో 444 విద్యుత్తు ఆటోలు కాగా... మిగతావి ట్రాక్టర్, గ్రెయిన్ క్లీనింగ్ యంత్రాలు. ఆటో ధర రూ.1.50 లక్షలు; ట్రాక్టర్, కాలువల శుభ్రత యంత్రం ఉమ్మడి యూనిట్ ధర రూ.7 లక్షలు. ఇందులో రాయితీ 35 శాతం, లబ్ధిదారు వాటా రెండు శాతం కాగా... మిగతా 63 శాతం కార్పొరేషన్ రుణంగా ఇస్తుంది. పారిశుద్ధ్య పనులు చేసినందుకు గానూ... ఆయా పంచాయతీలు నెలకు రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు లబ్ధిదారుకు చెల్లిస్తాయి. ఆ మొత్తంలో కొంత చొప్పున కంతులుగా చెల్లించాలి. నిర్దేశిత గడువు తరువాత లబ్ధిదారుకు వాహనం పూర్తిగా సొంతమవుతుంది.



నాగులుప్పలపాడు మండల కార్యాలయంలో ఇలా...

ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాలకు దాదాపు వంద వాహనాలు కేటాయించినా పంపిణీ చేయక నిరుపయోగంగా మారాయి. పథకం వివరాలను సైతం వెబ్‌సైట్‌లో అందుబాటులో లేకుండా చేయడం గమనార్హం.



రసాయన వ్యర్థం... తెస్తోంది అనర్థం

మద్దిపాడు గ్రోత్ సెంటర్‌లో మంగళవారం కనిపించిన దృశ్యాలివి. ఓ పరిశ్రమ వారు రసాయన వ్యర్థాలను తెచ్చి రహదారి పక్కన ఇలా పారబోశారు. వాటి నుంచి తీవ్ర దుర్వాసన వెలువడడంతో... అటుగా వెళ్లే కార్మికులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. నిబంధనల ప్రకారం రసాయన వ్యర్థాలను నిర్దేశిత ప్రమాణాల మేరకు శుద్ధి చేసి డంపింగ్ యార్డుకు తరలించాలి. యార్డు లేకపోవడంతో ఇలా ఎక్కడికక్కడ పడేస్తున్నారు. ఈ కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆ పరిసరాల్లో పనిచేసేవారు వాపోతున్నారు.

– ఈనాడు, ఒంగోలు





మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్దన్

అభివృద్ధికి కూటమి ప్రభుత్వ కార్యాచరణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. అద్దంకి బస్టాండ్ కూడలిలోని ఓ హోటల్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో అన్ని డివిజన్లు, గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఒంగోలు నుంచి కొత్తపట్నం తీరం వరకు రెండు వరుసల రోడ్డు నిర్మించి... బీచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన నేపథ్యంలో నాయకులతో చర్చించి కార్యాచరణ రూపొందించేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. పింఛను మొత్తం పెంపు, అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని నిర్ణయించారు. జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, కంది రవిశంకర్, భాజపా జిల్లా అధ్యక్షుడు పీవీ.శివారెడ్డి, యోగయ్య యాదవ్, మేయర్ గంగాడ సుజాత, తెదేపా నాయకులు మంత్రి శ్రీనివాసరావు, వైవీ.సుబ్బారావు, కొఠారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులకు ఇళ్ల స్థలాలిస్తాం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పాత్రికేయుల సమస్యలు పరిష్కరించడంతో పాటు... వారికి ఇంటి స్థలాలు అందజేస్తామని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ పాత్రికేయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో... సంతపేటలోని ఐఎంఏ హాల్‌లో మంగళవారం నిర్వహించిన తపాలా ప్రమాద బీమా పత్రాల పంపిణీలో ఆయన మాట్లాడారు. పాత్రికేయులకు ఈ బీమా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన నాయకులు కంది రవిశంకర్, ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాలాది మణిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ విధానాలతో మేలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ విధానాలతో రైతులకు బహుళ ప్రయోజనం చేకూరుతుందని మండల వ్యవసాయాధికారి కె.రమేష్ పేర్కొన్నారు. కొలసనకోట, మల్లవరం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అతిగా రసాయన ఎరువులు వినియోగించడం వల్ల నేల నిస్సారమై చౌడుగా మారుతుందన్నారు. వరిలో తెగుళ్ల నివారణ చర్యలు సూచించారు. జెడ్‌బీఎన్‌ఎఫ్ పథకం కింద ఆయా గ్రామాల రైతులకు పొద్దుతిరుగుడు, కూరగాయల విత్తనాలు అందజేశారు. సర్పంచులు డొక్కా మరియమ్మ, సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వీరాంజనేయులు, ఏఈవో శేషయ్య, వీపీఏలు సీహెచ్ దామేశ్వర్, హరితేజ పాల్గొన్నారు.



రైతులకు విత్తనాలు అందజేస్తున్న వ్యవసాయాధికారులు

పంచాయతీ ప్రణాళికలపై శిక్షణ

న్యూస్‌టుడే బృందం: 'పంచాయతీల అభివృద్ధి - మౌలిక సదుపాయాల కల్పన'పై ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు ఆయా మండల కేంద్రాల్లో మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. స్థానిక ఆదాయ వనరులు, ప్రభుత్వం అందజేసే ఆర్థిక సంఘం నిధుల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులు పేర్కొన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణకు అధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఒంగోలులో ఎంపీడీవో రాజశేఖర్, ఈవోఆర్డీ బాలచెన్నయ్య, ఏవో శేషబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతనూతలపాడులో ఈవోఆర్డీ రమణమ్మ, ఎంపీపీ బి.విజయ; మద్దిపాడులో ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రసాద్, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్ట్ మేనేజర్ సుధీర్ కుమార్, జిల్లా సమన్వయకర్త కేశవరావు, ఎంపీపీ వాకా అరుణా కోటిరెడ్డి; నాగులుప్పలపాడులో ఈవోఆర్డీ మురళీమోహన్, ఏవో దక్షిణామూర్తి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.



ఒంగోలు: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు



పెళ్లూరు: మహాలక్ష్మిగా జ్వాలాముఖి



ఒంగోలు: కన్యకా పరమేశ్వరి ఆలయంలో...



హరిహరక్షేత్రంలో ధనలక్ష్మిగా...



ఒడ్డెరపాలెంలో కొలువుదీరిన అమ్మవారు

మహాలక్ష్మీ నమోస్తుతే

దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం... కాశీవిశ్వేశ్వర ఆలయం, లాయర్‌పేట బాబా మందిరం, పెళ్లూరు, కొప్పోలు, చీమకుర్తి రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో అమ్మవారు మహాలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. గాంధీరోడ్డులోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో రూ.9,99,999; హరిహర క్షేత్రంలో రూ.6.52 లక్షలతో అమ్మవారిని ధనలక్ష్మిగా అలంకరించారు. సంతపేటలో నాగలక్ష్మి అమ్మవారు, సాయిబాబా నగరోత్సవం కనుల పండువగా సాగింది. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన విన్యాసాలు భక్తులను అలరించాయి. చెన్నయ్య ఆలయంలో పొన్నూరు వెంకట శ్రీనివాసులు ఆధ్యాత్మిక ప్రసంగం, కేశవస్వామిపేటలో ఇనమనమెళ్లూరి మురళీ కృష్ణ భక్తి సంకీర్తనావళి అలరించాయి. చీమకుర్తిలో అష్టలక్ష్మీ పూజ ఘనంగా నిర్వహించారు. సంతనూతలపాడులోని త్రిపురాంతకస్వామి దేవస్థానంలో పార్వతీ మాత, గద్దలగుంటలో రాజరాజేశ్వరి అమ్మవార్లు ధనలక్ష్మిగా పూజలందుకున్నారు.– న్యూస్‌టుడే బృందం



పూజలందుకుంటున్న అష్టలక్ష్ములు



ఊరేగింపులో కళాకారుల సందడి



సంతపేట: నాగలక్ష్మి అమ్మవారి నగరోత్సవం

న్యాయ సేవల సద్వినియోగంతో ప్రయోజనం



అవగాహన కల్పిస్తున్న న్యాయవాది ధనలక్ష్మి

కొత్తపట్నం, న్యూస్‌టుడే: న్యాయ వ్యవస్థలో మహిళలకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని సీనియర్ న్యాయవాది ఎన్.ధనలక్ష్మి తెలిపారు. 'విధాన్ సే సమాధాన్'లో భాగంగా మండల వెలుగు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. పని ప్రాంతాల్లో మహిళలకు ఎదురయ్యే లైంగిక వేధింపులు... వాటి నివారణకు యాజమాన్యాలు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. బాల్య వివాహాల నిరోధానికి అందరూ కృషి చేయాలన్నారు. ఉచిత న్యాయ సహాయం పొందే విధానాలు తెలియజేసి... సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాది కె.అరుణ, ఐసీడీఎస్ సీడీపీవో ఫణిరాజకుమారి, డీఆర్డీఏ ఏపీఎం విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే:

?: నగరంలోని గడియారం వీధికి గత ఆరు రోజులుగా తాగు నీటి సరఫరా నిలిచిపోయింది. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – హేమసుధ, స్థానిక మహిళ

✓: పంపుహౌస్‌లోకి నీరు చేరడంతో మోటారు దెబ్బతిని సమస్య తలెత్తింది. గురువారం సాయంత్రానికల్లా మరమ్మతులు పూర్తిచేసి సరఫరా పునరుద్ధరిస్తాం.
– నరసింహారావు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే:

?: బండ్లమిట్ట కూడలిలో డివైడర్‌పై ఉన్న సిమెంట్ దిమ్మె విరిగి ప్రమాదకరంగా మారింది. వాహనాలు ఏమాత్రం తాకినా పడిపోయేలా ఉంది. – స్థానికులు

✓: వెంటనే దిమ్మె తొలగించి సమస్య లేకుండా చూస్తాం.
– చంద్రయ్య, మున్సిపల్ ఇంజినీర్

మద్దిపాడు, న్యూస్‌టుడే:

?: గుండ్లకమ్మ జలాశయం ఆరంభం నుంచి శ్రీవారి ఆలయం వరకు విద్యుత్తు దీపాలు వెలగక... భక్తులు, సందర్శకులు ఇబ్బంది పడుతున్నారు.
– కారుమూడి వెంకటేశ్వర్లు, మల్లవరం

✓: పరిశీలించి... దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.
– నాగరాజు, డీఈ, గుండ్లకమ్మ జలాశయం

?: మద్దిపాడు జాతీయ రహదారి నుంచి తపాలా కార్యాలయానికి వెళ్లే మార్గంలో మురుగు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దోమల బెడదా పెరిగింది.
– ఎ.సుబ్బారావు, గ్రామస్థుడు

✓: సిబ్బందిని పంపి ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేపడతాం. – నూరుల్లా, గ్రామ కార్యదర్శి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే:

?: కనపర్తి పంచాయతీ తోపుపాలెంలో వీధి దీపాలు వెలగక రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం.
– కృష్ణమూర్తి, స్థానికుడు

✓: మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరిస్తాం.
– మహాలక్ష్మి, ఎంపీడీవో

వచ్చిందో అవకాశం... కావాలి ఈఎస్ఐ వైద్య సేవల సాకారం!

న్యూస్‌టుడే – చీమకుర్తి

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గెలాక్సీ గ్రానైట్ పరిశ్రమకు నిలయం చీమకుర్తి. అనుబంధంగా వందలాది యూనిట్లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వేలాది మంది కార్మికులూ పని చేస్తున్నారు. అయినప్పటికీ ఈ ప్రాంతంలో కార్మిక రాజ్య బీమా (ఈఎస్ఐ) వైద్య సేవలు అందని ద్రాక్షగానే మిగిలాయి. రాష్ట్రానికి కొత్తగా 30 ఈఎస్ఐ ఆసుపత్రులు మంజూరు కానున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించిన నేపథ్యంలో... ఈ ప్రాంతంలోనూ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

వేలాది మందికి ప్రయోజనం... : చీమకుర్తి, ఆర్ఎల్‌పురం, బూదవాడ పంచాయతీల పరిధిలో దాదాపు 40 గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. వీటికి అనుబంధంగా దాదాపు వెయ్యి పాలిషింగ్ యూనిట్లు, కంకర మిల్లులు, ఇతర పరిశ్రమలు కొలువుదీరాయి. క్వారీలు మినహా ఇతర సంస్థల్లో పనిచేసే కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించే అవకాశం ఉంది. పాలిషింగ్ పరిశ్రమల్లోనే పది వేల మందికిపైగా పని చేస్తున్నారు. ఓ యూనిట్‌లో రూ.25 వేల కంటే తక్కువ వేతనంతో పది మందికి తగ్గకుండా పనిచేస్తుంటే ఈఎస్ఐ సేవలు పొందే వీలుంటుంది. ఈ కార్డు ఉంటే ఏడాదిలో రూ.5 లక్షల వరకు వైద్య సదుపాయం పొందవచ్చు. హోటళ్లు, ఇతర పరిశ్రమల్లో పనిచేసే వారూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు.



గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు

చొరవ చూపితేనే...

పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి అనుబంధంగా గత ఇరవై ఏళ్లుగా ఈఎస్ఐ ప్యానల్ క్లినిక్ నిర్వహిస్తున్నారు. అప్పట్లో దాదాపు 200 మందికి గుర్తింపు కార్డులు ఇచ్చారు. వీరిలో చాలా మంది ప్రస్తుతం లేరు. అవగాహన కల్పించకపోవడంతో తరువాత కార్డులు జారీ పెద్దగా లేదు. ఇప్పటికైనా ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చీమకుర్తి పురపాలక సంఘంలో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించారు. మంత్రులు, రాజకీయ ప్రముఖులు పర్యటనకు వచ్చిన సందర్భాల్లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు హామీలు ఇచ్చినా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం అవకాశం ఉన్నందున స్థానిక ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సరస్వతిదేవి పూజ
కేరళ జ్యోతిషాలయం
విద్య, ఉద్యోగం, వ్యాపారం, వివాహం, ఆరోగ్యం, ధనము, ఆస్తులు, సంతానము, జ్ఞానము, గృహ నిర్మాణము, ఖర్చులు నష్టములు, భయము, నిద్ర లేకపోవడం, శత్రు దోషం, దృష్టి దోషం, రాహుకేతు దోషాలకు, శని దోషాలకు, కుజదోషాల సమస్యలకు పరిష్కారం చూపబడును:
శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, షాప్ నెంబర్. 45, ఒంగోలు.
సెల్: 89214 11713

శ్రీ సరస్వతీ దేవి అలంకారము
ఒంగోలు నగర పరిసర ప్రాంతముల వారికి
బాంబేటెక్స్ వారి శుభవార్త
SHOP NO. 134 & 135, శ్రీ బాపూజి మార్కెట్ కాంప్లెక్స్, ONGOLE.
Raymond Phant Rs.500/-
BSL Phant Rs.500/-
Cotton Shirt 1.60Cut Rs.300/-
Phant+Shirt Rs.800/-
పైన తెలిపిన ఆఫర్లను వినియోగించుకొని ఎప్పటివలె మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడగలరు
BOMBAYTEX
GENTS CLOTH & CUT PIECES SHOW ROOM
SHOP NO. 134 & 135, S.B.M.C. ONGOLE.
PROP:- K.V. SUBBA RAO, CELL:- 9966003542

(c) eenadu